teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 112 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 17 ఆగస్టు 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## ఎమ్మెల్సీలుగా ప్రొ. కోదండరాం, అలీఖాన్

### కౌన్సిల్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం



హైదరాబాద్, ఆగస్టు 16 (తీన్మార్ న్యూస్): ప్రొఫెసర్ కోదండరాం ప్రముఖ జర్నలిస్టు అమీర్ అలీఖాన్ ఎమ్మెల్సీలు ప్రమాణ స్వీకారం చేశారు. శాసనమండలిలోని తన చాంబర్‌లో కౌన్సిల్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఇరువురితో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ

మిగతా 2 లో



## రెవెన్యూ పరిపాలనలో అనేక మార్పులు

### సమస్యల పరిష్కారాలు ఎమ్మార్వో, ఆర్డీఓ స్థాయిలోనే జరిగేలా చర్యలు

తెలంగాణ బ్యూరో, ఆగస్టు 16 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పరిపాలన విషయంలో అనేక మార్పులు తీసుకొచ్చింది. ముఖ్యంగా రెవెన్యూకు సంబంధించి పలు మార్పులను తీసుకొచ్చింది. ఇక అనేక మార్పులకు సిద్ధమవుతుంది. ఈ నేపథ్యంలోనే రెవెన్యూలో అధికార వికేంద్రీకరణ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తుంది. అందుకే ఈ ఏడాది మార్చిలో మండల, డివిజన్ స్థాయిలో

మిగతా 2 లో



## డాక్టర్ అత్యాచార ఘటనపై ప్రభుత్వం స్పందన విచిత్రం

### స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రే న్యాయం చేయాలని ర్యాలీ..!

చౌకబారు
రాజకీయాలంటూ ఆరోపనలు
సీఎం రోడ్డెక్కడం విచిత్రం
అంటూ నెటిజన్లు కామెంట్స్
ప్రభుత్వం, పోలీసుల తీరుపై
హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం



తీన్మార్ న్యూస్ డెస్క్, ఆగస్టు 16 (తీన్మార్ న్యూస్): కోల్‌కతా లేడీ డాక్టర్ అత్యాచారం, హత్య ఘటన దేశ ప్రజల్లో ఆగ్రహావేశాలను రాజేసింది. ప్రభుత్వ ఆధీనంలోని నగరం నడిబొడ్డున ఉన్న ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ, ఆస్పత్రిలో నైట్ డ్యూటీలో ఉన్న వైద్యురాలు అత్యంత పాశవికంగా రేప్, హత్యకు గురైంది. ఈ ఘటన దేశవ్యాప్తంగా మెడికోలు, మహిళలు, సాధారణ ప్రజల్లో తీవ్ర ఆగ్రహానికి కారణమైంది. ఈ కేసులో రాష్ట్ర ప్రభుత్వం తీరు, పోలీసుల నిర్లక్ష్యంపై కలకత్తా హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ కోర్టు సీబీఐకి కేసుని బదిలీ చేసింది. ఇదిలా ఉంటే శుక్రవారం పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీ బాధితురాలికి న్యాయం

మిగతా 2 లో

## ఉద్యమ నేతకు ఎమ్మెల్సీ కిరీటం

### సంతోషాన్ని వ్యక్తంచేస్తున్న అభిమానులు



ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ ఆకాంక్షలు మొదలు రాష్ట్ర ఏర్పాటు వరకు తెలంగాణ ఉద్యమ పోరాటాన్ని రాష్ట్రం నలుమూలల వ్యాపింపజేసిన నేత కోదండరాంకు ఎమ్మెల్సీ కిరీటం దక్కింది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ జన సమితి, వామపక్ష పార్టీలతో పొత్తు పెట్టుకున్న విషయం తెలిసింది.ఆ పొత్తులో భాగంగా ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోదండరాంకు ఎమ్మెల్సీ అవకాశం కల్పించారు.

హన్మకొండ, ఆగస్టు 16 (తీన్మార్ న్యూస్): గత మూడు నాలుగు నెలల క్రితం గవర్నర్ కోట ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరాం, జర్నలిస్ట్ అమీర్ అలీ ఖాన్ లను కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. ఆ క్రమంలో టిఆర్ఎస్ పార్టీ చెందిన కొంత మంది నాయకులు హైకోర్టులో కేసు దాఖలు చేయగా తెలంగాణ హైకోర్టు గవర్నర్ ఉత్తర్వులను నిలిపివేసింది. తదనంతరం రాష్ట్ర కాంగ్రెస్ నేతలు హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. కేసు విచారణ సందర్భంగా గురువారం సుప్రీంకోర్టు హైకోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే విధించింది. దీంతో గవర్నర్ కోటాలో

మిగతా 2 లో



## రుణమాఫీ అయిపోయే.. నీ రాజీనామా ఏడబాయే

### మాజీ మంత్రి హరీష్‌రావుపై నగరంలో వెలిసిన ఫ్లెక్సీలు

హైదరాబాద్, ఆగస్టు 16 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్‌రావుపై హైదరాబాద్ నగరంలో శుక్రవారం (ఆగస్టు16) ఫ్లెక్సీలు వెలిశాయి. రుణమాఫీ అయిపోయే నీ రాజీనామా ఏడబోయే అంటూ ఫ్లెక్సీల్లో హరీశ్‌రావును ప్రశ్నించారు. ఫ్లెక్సీలపై

మిగతా 2 లో



## బీఆర్ఎస్ బీజేపీలో విలీనం అవుతుంది

హరీశ్ అసెంబ్లీలో అపోజిషన్ లీడర్..?
కెసిఆర్ ఎదో ఒక రాష్ట్రానికి గవర్నర్..?
రుణమాఫీ కోసం రూ. 5 వేల కోట్లు రిజర్వ్
మాఫీ కాని వాళ్లు కలెక్టరేట్లలో ఫిర్యాదు చేయెుచ్చు
చిట్ చాట్ లో సీఎం రేవంత్ రెడ్డి వాఖ్యలు

న్యూ ఢిల్లీ, ఆగస్టు 16 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ పార్టీ బీజేపీలో విలీనం అవుతుందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. విలీనం తర్వాత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఏదో ఒక రాష్ట్రానికి గవర్నర్ అవుతారని అన్నారు. ఆయన కుమారుడు, ప్రస్తుత బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు కేంద్ర

మిగతా 2 లో

## అతి త్వరలో కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ విలీనం

### కేటీఆర్‌ను పీసీసీ చీఫ్ అవుతారని జోస్యం

### రాష్ట్ర రాజకీయాలపై కేంద్రమంత్రి బండి సంచలన వ్యాఖ్యలు

న్యూ ఢిల్లీ, ఆగస్టు 16 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాజకీయాలపై కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అతి త్వరలో కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ విలీనం కాబోతుందన్నారు. కేటీఆర్‌ను పీసీసీ చీఫ్ అవుతారని జోస్యం చెప్పారు. అలాగే, కవిత బెయిల్‌పై కావాలనే కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. కాగా, కేంద్రమంత్రి బండి సంజయ్ తాజాగా మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ విలీనం తథ్యం. ఈ క్రమంలోనే కేసీఆర్‌కు ఏఐసీసీ, కేటీఆర్‌కు పీసీసీ చీఫ్, కవితకు

మిగతా 2 లో



## సచివాలయం ముందు రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణ ఏర్పాట్లు

### పెండింగ్ పనులను పరిశీలించిన మంత్రులు, కాంగ్రెస్ నాయకులు

### ఈ నెల 20న ఆవిష్కరించునున్న రాజీవ్ గాంధీ విగ్రహం

హైదరాబాద్, ఆగస్టు 16 (తీన్మార్ న్యూస్): సచివాలయం ముందు రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణ ఏర్పాట్లకు సంబందించిన పెండింగ్ పనులను మంత్రులు, కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. ఈ నెల 20వ తేదిన మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా సచివాలయం ముందు ఏర్పాటు చేస్తున్న రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు.

మిగతా 2 లో



## నేడు దేశవ్యాప్తంగా నాన్ ఎమర్జెన్సీ మెడికల్ సేవలను బంద్

### మహిళా డాక్టర్ అత్యాచార ఘటనపై ఐఎంఏ కీలక నిర్ణయం

### అత్యవసర మినహా 24గం.పాటు నిలిచిపోనున్న వైద్య సేవలు




.. వివరాలు 2లో



## రాజధాని హైదరాబాద్ నగరంలో భారీ వర్షం

### రోడ్లపై వాహనదారులు తప్పని ఇబ్బందులు

### పలుచోట్ల భారీగా ట్రాఫిక్‌జామ్

.. వివరాలు 2లో

## త్వరలో టిజిఆర్టిసీలో మొబైల్ టికెట్స్, మొబైల్ బస్‌పాస్‌లు

### పెరిగిన రద్దీకి కొత్త బస్సుల కొనుగోలు ప్లాన్

### త్వరలో కొత్తగా రానున్న 100 ఎలక్ట్రిక్ బస్సులు



హైదరాబాద్, ఆగస్టు 16 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత మహాలక్ష్మి పథకం తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఈ పథకం ద్వారా రాష్ట్ర మహిళలకు బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేసేందుకు అవకాశం కల్పించింది. తాజాగా ఆర్టీసీ ప్రయాణికులకు రవాణా సంస్థ శుభవార్త చెప్పింది. ఈ మేరకు

మిగతా 2 లో

## మహిళలపై కేటీఆర్ వ్యాఖ్యలకు మహిళా కమిషన్ నోటీసులు

### ఆగస్టు 24న కమిషన్ ఎదుట విచారణకు ఆదేశాలు

హైదరాబాద్, ఆగస్టు 16 (తీన్మార్ న్యూస్): మహిళలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను సుమోటోగా తీసుకున్న తెలంగాణ మహిళా కమిషన్ నోటీసులు ఇచ్చింది. ఆగస్టు 24న కమిషన్ ఎదుట



మిగతా 2 లో

# ఉద్యమ నేతకు "ఎమ్మెల్సీ" కిరీటం

**మొదటి పేజీ తరువాయి**





ప్రతిపాదించబడిన ఆ ఇద్దరికీ ఉన్న అడ్డంకులు తొలగిపోవడంతో శుక్రవారం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి శాసనమండలిలో వారి చేత ప్రమాణస్వీకారం చేయించారు. దీంతో తెలంగాణ ఉద్యమ ప్రారంభం నుండి రాష్ట్ర సాధన వరకు తెలంగాణ వ్యాప్తంగా విద్యార్థులు, యువకులు, ప్రజలు వివిధ ప్రజా సంఘాలతో కలిసి ప్రొఫెసర్ కోదండరాం పెద్ద ఎత్తున పోరాటాలు చేశారు. మిలియన్ మార్చ్ పోరాటంతో కోదండరాం తెలంగాణ ప్రజలతో ప్రత్యేక గుర్తింపును ఏర్పరచుకున్నారు. ఎమ్మెల్సీ కోదండరాంకు వరంగల్ ఉమ్మడి జిల్లాతో అవినాభావ సంబంధం ఏర్పడిందని ఆయన అభిమానులు జిల్లాలో సంబరాలు చేసుకుంటున్నారు. దశాబ్దంన్నార పోరాటంలో జిల్లాలో ఎన్నో పర్యాయాలు పర్యటించి ప్రజలని పోరాటానికి సన్నద్ధం చేసిన నేతగా కోదండరాం జిల్లా ప్రజలకు దగ్గరయ్యారు. జిల్లాలోని కాకతీయ యూనివర్సిటీ మొదలు అనేక ప్రభుత్వ,ప్రైవేటు డిగ్రీ, పీజీ కళాశాలలోని విద్యార్థులను తెలంగాణ పోరాటంలోకి తీసుకువచ్చి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని కోదండరాం ఉధృతంగా నిర్వహించారు. దాంతో పాటుగా తెలంగాణ జన సమితి రాజకీయ పార్టీని ఏర్పాటు చేసి జిల్లాలోని నర్సంపేట, పరకాల స్థానాలతో పాటు మరికొన్నిచోట్ల అభ్యర్థులను నిలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో పాల్గొన్న జిల్లాలోని ఉద్యమ నాయకులు ఉద్యమ సానుభూతిపరులు కోదండరాంకు ఎమ్మెల్సీ స్థానం దక్కడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాజకీయ జేఏసీ చైర్మన్గా ప్రత్యేక తెలంగాణ ఉద్యమ పోరాటాన్ని కోదండరాం ముందు వరసలో ఉండి నడిపించారు. రాష్ట్ర అవతరణ అనంతరం జరిగిన అనేక రాజకీయ పరిణామాలతో కేసీఆర్ కోదండరాంల మధ్య దూరం పెరిగి ఎన్నో అవమానాల పాలయ్యారు. ప్రత్యేక రాష్ట్ర తెలంగాణ ఏర్పడిన తర్వాత కోదండరాంకు మంచి అవకాశాలు ఉంటాయని తెలంగాణ ప్రజలు భావించారు.కానీ కెసిఆర్ కోదండరాంల మధ్య ఉన్న సఖ్యత చెడిపోవడంతో కోదండరాంకు ఎలాంటి అవకాశాలు రాకుండా మిగిలిపోయారు. దశాబ్దం తర్వాత ఏర్పడిన రాజకీయ పరిణామాలతో కోదండరాం కాంగ్రెస్తో పొత్తు పెట్టుకుని ముందుకు సాగారు. ఆ సమయంలో రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంతో కోదండరాంకు ఎమ్మెల్సీ కిరీటం దక్కిందని జిల్లా ప్రజలు చర్చించుకుంటున్నారు.

# రెవెన్యూ పరిపాలనలో అనేక మార్పులు

**మొదటి పేజీ తరువాయి**

అధికారులకు పలు బాధ్యతలను అప్పగిస్తూ ఉత్తర్వ్యులు జారీ చేసింది.
తెలంగాణ ప్రభుత్వం రికార్డ్స్ ఆఫ్ రైట్స్ (ఆర్ఓఆర్)-2024' డ్రాఫ్ట్ బిల్లులోనూ ప్రిసైడ్ఙ్ ఆఫీసర్స్ అనే అంశాన్ని ప్రస్తావన తీసుకొచ్చింది. ఈ ప్రిసైడ్ఙ్ ఆఫీసర్ ద్వారా వీలైనంత ఎక్కువ సమస్యలకు పరిష్కారాలు ఎమ్మార్వో, ఆర్డీఓ స్థాయిలోనే జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా డ్రాఫ్ట్ బిల్లుపై ప్రజాభిప్రాయ సేకరణ చేపడుతున్న ప్రభుత్వం అనేక సందేహాలకు సమాధానాలిస్తూనే, సవరణలు కూడా చేసేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. అయితే రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయి గైడ్ లైన్స్ రూపొందించిన తరువాతనే ఏ అధికారికి ఎలాంటి బాధ్యతలు అప్పగిస్తారనే దానిపై స్పష్టత రానున్నది.

# రుణమాఫీ అయిపోయే.. నీ రాజీనామా ఏడబాయే

**మొదటి పేజీ తరువాయి**

కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అభిమానుల పేర్లున్నాయి. కాగా, ఆగస్టు 15 లోపు కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని గతంలో హరీశ్‌రావు ప్రకటించారు. తుదివిడత రూ.2 లక్షల రుణమాఫీ నిధుల విడుదల సందర్భంగా హరీష్‌రావు రాజీనామా అంశాన్ని సీఎం రేవంత్‌రెడ్డి గురువారం వైరా సభలో ప్రస్తావించారు. మొత్తం 3 విడతల్లో రూ. 2లక్షల వరకు రైతుల రుణాలను మాఫీ చేసినట్లు ప్రభుత్వం వెల్లడించింది.

# బీఆర్ఎస్ బీజేపీలో విలీనం అవుతుంది :సీఎం రేవంత్

**మొదటి పేజీ తరువాయి**

మంత్రి పదవి ఇస్తారని చెప్పారు. కేసీఆర్ మేనల్లుడు, సిద్దపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అసెంబ్లీలో అపోజిషన్ లీడర్ అవుతారని సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఆయన ఢిల్లీలో మీడియాతో చిట్ చాట్ చేశారు. ప్రస్తుతం రాజ్యసభలో బీఆర్ఎస్ కు నలుగురు ఎంపీలున్నారని, విలీనం తర్వాత వీళ్లంతా బీజేపీ ఎంపీలుగా మారిపోతారని తెలిపారు. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అభియోగాలు ఎదుర్కొంటూ తీహార్ జైల్లో ఉన్న ఎమ్మెల్సీ కవితకు ఆ తర్వాత బెయిల్ వస్తుందని సీఎం చెప్పారు. ఇప్పుడు ఆ పార్టీ నేతలు ఖండించినా అది జరగకమానదని అన్నారు. త్వరలోనే ఫాక్స్ కాన్ సంస్థ ప్రతినిధులు హైదరాబాద్ వస్తారని తెలిపారు. రైతు రుణమాఫీ కోసం రూ. 5 వేల కోట్లు రిజర్వులో ఉంచామని చెప్పారు. రుణమాఫీకాని వారు కలెక్టరేట్ కు వెళ్లి ఫిర్యాదు చేయొచ్చని అన్నారు. ఒకే కుటుంబంలో వారికి రూ. 2 లక్షలకు పైగా రుణం ఉంటే వారిని ఒక యూనిట్ గా పరిగణించి రూ. 2 లక్షల వరకు మాఫీ చేస్తున్నట్టు సీఎం చెప్పారు. తన మార్కు ఉండాలనే పంద్రాగస్టు రోజున రుణమాఫీని ప్రకటించి అమలు చేశానని సీఎం అన్నారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు ఏమీ ఇవ్వలేదని అన్నారు.

# అతి త్వరలో కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ విలీనం

**మొదటి పేజీ తరువాయి**

రాజ్యసభ సీటు ఖాయం. బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకుని పదవులు పంచుకున్న చరిత్ర ఆ పార్టీల సొంతం. కవిత బెయిల్‌కు, బీజేపీకి ఏం సంబంధం?. బీఆర్ఎస్ పార్టీది ముగిసిన అధ్యాయం. ప్రజలు ఛీత్కరించిన ఆ పార్టీతో పొత్తు పెట్టుకోవాల్సిన ఖర్మ బీజేపీకి లేదు. బీఆర్ఎస్‌ను విలీనం చేసుకోవాలని కాంగ్రెస్ తహతహలాడుతోంది. పథకం ప్రకారమే ఆ పార్టీ ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్నారు. అతి త్వరలోనే కాంగ్రెస్ లో బీఆర్ఎస్ విలీనమవడం తథ్యం. బీఆర్ఎస్‌ను వీలీనం చేసుకుంటే బెయిల్ వస్తుందనడం మూర్ఖత్వం. ఆమ్ ఆద్మీ పార్టీని విలీనం చేసుకుంటేనే సిసోడియాకు బెయిల్ వచ్చిందా?. బాధ్యతాయుత పదవుల్లో ఉంటూ న్యాయస్థానాలపై బురదచల్లుతురా?. కవిత బెయిల్ విషయంలో కావాలనే బీజేపీపై కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోంది. కాళేశ్వరం, డ్రగ్స్, ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో కేసీఆర్, కేటీఆర్‌ను ఎందుకు అరెస్ట్ చేయడం లేదు?. నువ్వు కొట్టినట్లు చేయ్.. నేను ఏడ్చినట్లు చేస్తానన్నట్లుంది కాంగ్రెస్, బీఆర్ఎస్ తీరు. బీజేపీలో బీఆర్ఎస్ విలీనమవుతుందని, అందులో భాగంగానే కవితకు బెయిల్ రాబోతుందంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నా. కవితకు బెయిల్ ఇవ్వాలా? వద్దా? అనేది న్యాయ స్థానం పరిధిలోని అంశం. సీఎం రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ నేతలకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా కాళేశ్వరం సహా అనేక అంశాల్లో వేల కోట్ల రూపాయల అవినీతి, అక్రమాలకు పాల్పడ్డ కేసీఆర్, కేటీఆర్‌లను జైలుకు పంపాలి. కేసీఆర్ కుటుంబ ఆస్తులను జప్తు చేయాలి. లేనిపక్షంలో దాగుడుమూతలాడుతున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ప్రజలు తగిన గుణ పాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు అంటూ కామెంట్స్ చేశారు.

# డాక్టర్ అత్యాచార ఘటనపై "ప్రభుత్వం" స్పందన విచిత్రం

**మొదటి పేజీ తరువాయి**




చేయాలని డిమాండ్ చేస్తూ కోల్‌కతాలో ర్యాలీ చేపట్టారు. వైద్యురాలికి మద్దతు నిరసన తెలుపుతున్న సమయంలో కొందరు దుండగులు ఆస్పత్రిలోకి చొరబడి దాడి చేశారు. దీనిని ఈ రోజు విచారించిన హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన రోజే మమతా ఈ ర్యాలీ చేసింది. ఈ ఘటన జరిగిన తర్వాత మమతా బెనర్జీ మాట్లాడుతూ బీజేపీ, సీపీఎంలు దీనిని చౌకబారు రాజకీయాల కోసం వాడుకుంటున్నాయని ఆరోపించారు. నిందితుడికి ఉరిశిక్ష విధించాలని డిమాండ్ చేశారు. ఇక్కడ విచిత్రం ఏంటంటే, పశ్చిమ బెంగాల్ సీఎంగా ఉన్న మమతా బాధితురాలికి న్యాయం చేయాల్సింది పోయి, న్యాయం కోసం రోడ్డెక్కడం విచిత్రంగా ఉందని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. మొదటి నుంచి ఈ కేసులో ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని వారు మమతాపై విమర్శలు గుప్పిస్తున్నారు. మరోవైపు ఈ కేసును విచారిస్తున్న సీబీఐకి ఆదివారం లోగా నిందితులను కనిపెట్టాలని ఆమె అల్టిమేటం జారీ చేయడం కూడా వివాదాస్పదమైంది. దీనిపై బీజేపీ నేత సుధాన్షు త్రివేది స్పందిస్తూ.. సీబీఐకి 70 సెకన్లలో కేసును హ్యాండ్ ఓవర్ చేసి, 7 రోజుల అల్టిమేటం ఇవ్వడంపై ఆయన విమర్శలు గుప్పించారు. కాగా ఘటన జరిగిన నాలుగైదు రోజుల తర్వాత ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉన్న రాహుల్ గాంధీ స్పందించారు. బాధితురాలికి సరైన న్యాయం చేయాలని సుతిమెత్తగా చెప్పారు. మిగతా పార్టీలు కూడా ఈ కేసును పెద్ద అంశంగా చూడటం లేదు. దేశవ్యాప్తంగా మెడికోలు ధర్నాలు, నిరసనలు తెలియజేస్తున్నా కూడా ఈ అంశాన్ని పెద్దగా ప్రస్తావించకపోవడం గమనార్హం. ఇటీవల ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన మైనర్ బాలిక అత్యాచార ఘటనలో సమాజ్‌వాదీ పార్టీ నేత ఉండటం, మరో మైనర్ బాలిక లైంగిక వేధింపుల కేసులో కూడా అదే పార్టీకి చెందిన నేత ఉండటంతో కాంగ్రెస్ సహా, ఇతర ప్రధాన ప్రతిపక్షాలు మౌనంగా ఉన్నాయి. సెలెక్టివ్‌గా అంశాలపై స్పందించడాన్ని ప్రజలు విమర్శిస్తున్నారు.

# త్వరలో టిజిఆర్టిసీలో మొబైల్ టికెట్స్, మొబైల్ బస్ పాస్‌లు

**మొదటి పేజీ తరువాయి**




ఆర్టీసీ ఎండీ సజ్జనార్ మాట్లాడారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్య పథకాన్ని ఆర్టీసీ విజయవంతంగా అమలు చేస్తోందని ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ పేర్కొన్నారు. సిబ్బంది క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేస్తున్నారని చెప్పారు.
మరోవైపు ఆర్టీసీ బస్సుల్లో రద్దీ విపరీతంగా పెరిగిన విషయం తెలిసిందే. ఈ సమస్యను దృష్టిలో పెట్టుకుని పరిష్కారం కోసం ప్రయత్నిస్తున్నట్లు ఎండీ సజ్జనార్ తెలిపారు. పెరిగిన రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులను కొనుగోలు చేసేందుకు యాజమాన్యం ప్లాన్ చేస్తోందని చెప్పారు. త్వరలో కొత్తగా 100 ఎలక్ట్రిక్ బస్సులు రాబోతున్నాయన్నాయని చెప్పారు. హైదరాబాద్‌తో పాటు జిల్లాలకు వాటిని నడిపేందుకు సంస్థ చర్యలు తీసుకుంటోందన్నారు. ప్రయాణికులకు మెరుగైన సేవలందించేందుకు ఆటోమేటిక్ ఫేర్ కలెక్షన్ సిస్టంను సంస్థ అమలు చేస్తోందని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు. బస్సుల్లో యూపీఐ, డెబిట్, క్రెడిట్ కార్డులతో కూడిన డిజిటల్ పేమెంట్స్, స్మార్ట్ కార్డ్స్, మొబైల్ టికెట్స్, మొబైల్ బస్ పాస్ ల సౌకర్యాలను అందుబాటులోకి తీసుకువస్తున్నామని ఎండీ సజ్జనార్ ఈ సందర్భంగా తెలిపారు. ఇప్పటికే డిజిటల్ పేమెంట్స్‌కు సంబంధించిన పైలట్ ప్రాజెక్ట్ దిల్ సుఖ్ నగర్, బండ్లగూడ డిపోల్లో అమలవుతోందన్నారు.

# నేడు దేశవ్యాప్తంగా నాన్ ఎమర్జెన్సీ మెడికల్ సేవలను బంద్

న్యూ ఢిల్లీ, ఆగష్టు 16 (తీన్మార్ న్యూస్): పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కత్తాలో మహిళా డాక్టర్ అత్యాచార ఘటనకు నిరసనగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. నేడు దేశవ్యాప్తంగా నాన్ ఎమర్జెన్సీ మెడికల్ సేవలను బంద్ చేయాలని ఐఎంఏ నిర్ణయించింది. అర్థమయ్యేలా చెప్పాలంటే దేశవ్యాప్తంగా అత్యవసర వైద్య సేవలు తప్ప ఇతరత్రా వైద్య సేవలు 24 గంటల పాటు నిలిచిపోనున్నాయి. మెజారిటీ డాక్టర్లు ఆగస్ట్ 17న స్ట్రైక్‌లో ఉంటారు. శనివారం ఉదయం 6 గంటల నుంచి దేశవ్యాప్తంగా వైద్య సేవలు బంద్ కాబోతున్నాయి. ఆగస్ట్ 17 ఉదయం 6 గంటల నుంచి ఆగస్ట్ 18 ఉదయం 6 గంటల వరకు వైద్యులు విధులను బహిష్కరించనున్నారు. హాస్పిటల్‌లో ఓపీడీలు నడిచే పరిస్థితి ఉండదు. సాధారణ వైద్య సేవలు నిలిచిపోనున్నాయి. కోల్‌కత్తాలోని ఆర్జీ కర్ హాస్పిటల్‌లో ట్రైనీ డాక్టర్‌ను ఓ దుర్మార్గుడు కిరాతకంగా అత్యాచారం చేసి చంపేసిన ఉదంతం దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. దేశవ్యాప్తంగా వైద్యులు ఈ దారుణ ఘటనపై నిరసనగళం వినిపించారు. ఆగస్ట్ 15న స్వాతంత్ర్య దినోత్సవం అయినప్పటికీ ఆరోజు కూడా వైద్యులు నిరసనలను కొనసాగించారు. హత్యను నిరసిస్తూ ఆగస్ట్ 13న దేశవ్యాప్తంగా ఓపీడీ సేవలను బంద్ చేసి నిరసన కార్యక్రమాలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఆర్జి కర్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ సెమినార్ హాల్‌లో ఆగస్ట్ 9న నగ్నంగా లేడీ ట్రైనీ డాక్టర్ మృతదేహం లభ్యమైంది. పోస్ట్‌మార్టం చేసిన అనంతరం ఆమెని అత్యాచారం చేసి హత్య చేశారని తేలింది. ఆమె అదే హాస్పిటల్‌లో ట్రైనీగా మెడిసిన్ ప్రాక్టీస్ చేస్తున్న జూనియర్ డాక్టర్‌గా గుర్తించారు. ఆమె శరీర అవయవాలపై గాయాలు, ప్రైవేట్ పార్ట్స్‌లో రక్తస్రావం జరిగినట్లు పోస్టుమార్టం రిపోర్ట్‌లో పేర్కొన్నారు. కోల్‌కతాలోని ప్రాథమిక పోస్ట్‌మార్టంలో హత్యకు ముందు ఆమె లైంగిక వేధింపులకు గురైందని తేలింది.

# పాండవుల గుట్టలో పర్యటించనున్న మంత్రులు

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వెల్లడి



జయశంకర్ భూపాలపల్లి, ఆగష్టు 16 (తీన్మార్ న్యూస్): ఈనెల 20వ తేదీన రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, ఇతర ముఖ్య నేతలు భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండలం తిరుమలగిరి గ్రామ శివారులోని పాండవుల గుట్టలో పర్యటించనున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఇతర అధికారులతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాండవుల గుట్ట వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. ముందుగా గుట్ట కింద నుండి గుట్టపైకి మెట్ల మార్గంలో కలెక్టర్ ఇతర అధికారులతో కలిసి నడుచుకుంటూ వెళ్ళారు. గుట్ట పైన ఉన్న పాండవుల గుహ, కుంతీ గుహ, మేకల బండ, మింగీస బండ, కోట కట్టలు, పురాతన గుహ, శిలా తోరణంలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, ఇతర ముఖ్య నేతలు హాజరు కానున్నారని, ఈ పర్యటనను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు. సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో మేడిగడ్డ పర్యటనకు రోడ్డు మార్గంలో వచ్చిన సందర్భంలో పాండవుల గుట్ట ప్రాంతాలను బస్సులోంచి చూపించి, ఆ గుట్టలను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలని సీఎంను కోరినట్లు ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఆ మేరకు పాండవుల గుట్టను అభివృద్ధి చేసేందుకు పర్యాటక మంత్రి ఈ గుట్టలకు రానున్నారని, అవసరమైన నిధులు కేటాయించాలని కోరనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా పాండవుల గుట్ట పైనుండి బుగులోని శ్రీ వేంకటేశ్వరస్వామి గుట్టకు నేరుగా వెళ్లేందుకు ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా రావులపల్లి, తిరుమలగిరి, జగ్గయ్యపేట, వెంకటేశ్వర్లపల్లి, కొత్తపల్లి(బీ), జూబ్లీనగర్ గ్రామాల నుండి పాండవుల గుట్ట కు వచ్చే అన్ని రోడ్లను డెవలప్ చేసేలా ప్రతిపాదనలు పంపనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# మహిళలపై కేటీఆర్ వ్యాఖ్యలకు మహిళా కమిషన్ నోటీసులు

**మొదటి పేజీ తరువాయి**

విచారణకు హాజరుకావాలని ఆదేశించింది.

**కేటీఆర్ ఏమన్నారంటే.?**

బస్సుల్లో అల్లం, ఎల్లిపాయలు ఒలిస్తే తప్పా అని మంత్రి సీతక్క అడుగుతున్నరు. తప్పని మేం ఎక్కడన్నం అక్క. మేం అన్లేదు. కాకపోతే దానికోసమే బస్సు పెట్టిర్రని మాకు తెల్వక మేం ఇన్నిరోజులు మామూలుగా బస్సులు నడిపినం. మాకేమో తెల్వకపాయే. మీరు అప్పుడే చెబితే బాగుండు. బస్సుల సంఖ్య పెంచు. మనిషికో బస్సు పెట్టు. కుటుంబాలకు కుటుంబాలు పోయి అందులో కుట్లు, అల్లికలు చేసుకుంటరు. అవసరమైతే బ్రేక్ డ్యాన్సులు, రికార్డింగ్ డ్యాన్సులు, ఇంకేమేం చేసుకుంటారో చేసుకోనియండి. మేమెందుకు వద్దంటం అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

**కేటీఆర్ క్షమాపణ**

కేటీఆర్ వ్యాఖ్యలపై తెలంగాణ వ్యాప్తంగా నిరసనలు వ్యక్తం కావడంతో ట్విట్టర్ వేదికగా సారీ చెప్పారు. గురువారం పార్టీ సమావేశంలో యథాలాపంగా చేసిన వ్యాఖ్యల వల్ల మా మహిళా సోదరీమణులకు మనస్తాపం కలిగితే, నేను విచారం వ్యక్తం చేస్తున్నాను. నా అక్కచెల్లమ్మలను కించపరిచే ఉద్దేశం ఎప్పుడూ లేదు అని కేటీఆర్ పోస్ట్ చేశారు.

# రాజధాని హైదరాబాద్ నగరంలో భారీ వర్షం



హైదరాబాద్, ఆగష్టు 16 (తీన్మార్ న్యూస్): రాజధాని హైదరాబాద్ నగరంలో శుక్రవారం (ఆగష్టు16) మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. మణికొండ, పంజాగుట్ట, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, టోలిచౌకిలో వర్షం దంచికొట్టింది. దీంతో రోడ్లపై వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. పలుచోట్ల ట్రాఫిక్‌జామ్ అయింది. నగరవ్యాప్తంగా క్యుములోనింబస్ మేఘాలు కమ్ముకోవడంతో మధ్యాహ్నం నగరంలోని చాలా ప్రాంతాల్లో భారీ వర్షం పడే అవకాశముందని వాతావరణకేంద్రం తెలిపింది. అత్యవసర పనులు ఉంటేనే ఇళ్లలో నుంచి బయటికి రావాలని, నగరవాసులు అప్రమత్తంగా ఉండాలని జీహెచ్ఎంసీ సూచించింది. కాగా, గురువారం రాత్రి కురిసిన గాలివానకు నగరంలోని చాలా ప్రాంతాలు అతలాకుతలమైన విషయం తెలిసిందే. హైదరాబాద్ నగరంతో పాటు దక్షిణ తెలంగాణలోని పలు జిల్లాల్లోనూ భారీ వర్షాలు పడే ఛాన్సున్నట్లు సమాచారం.

# ఎమ్మెల్సీలుగా ప్రొ. కోదండరాం, అలీఖాన్

**మొదటి పేజీ తరువాయి**

విప్ బీర్ల అయిలయ్య, ఎమ్మెల్సీ మహేశ్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన ఎమ్మెల్సీలకు మంత్రులు అభినందనలు తెలియజేశారు. అసెంబ్లీ కార్యదర్శి వారికి రూల్ బుక్ అందజేశారు. అనంతరం ప్రొఫెసర్ కోదండరాం మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రికి, గవర్నర్, మండలి చైర్మన్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. తాను ఎమ్మెల్సీగా కావడంతో ఉద్యమకారులు సంతోషంగా ఉన్నారని చెప్పారు. ఎమ్మెల్సీ కావడం అదనపు బాధ్యత మాత్రమేనని భావిస్తున్నాని తెలిపారు. ఉద్యమకారులు, అమరవీరుల ఆంక్షల మేరకు పనిచేస్తానని వెల్లడించారు. అనేకమంది బలిదానాలు చేయడం వల్లే తాము ఈ స్థానంలో ఉన్నామన్నారు.

# సచివాలయం ముందు రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణ ఏర్పాట్లు

**మొదటి పేజీ తరువాయి**

దీనికి సంబంధించిన పెండింగ్ పనులను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తదితరులు పరిశీలించారు. రాజీవ్ గాంధీ విగ్రహ ప్రాంగణ మ్యాప్ ను పరిశీలించిన మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి పలు సూచనలు చేశారు. ఇప్పటికే విగ్రహ ఏర్పాటు పూర్తైనందున ల్యాండ్ స్కేపింగ్ సహా ఇతర పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని మంత్రులు ఆదేశించారు. కాగా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక సచివాలయం ముందు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా ఫిబ్రవరి 14న రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటుకు సీఎం రేవంత్ రెడ్డి శంఖుస్థాపన చేశారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# పసిమొగ్గలపై దమనకాండ

మొన్నీమధ్యన ఇరాక్ బాలికల వివాహ వయసును తగ్గించింది. ఇజ్రాయెల్ పిల్లలు చదివే పాఠశాల మీద బాంబుల దాడి జరిపింది. ఉక్రెయిన్ దేశంలో రష్యా కొనసాగిస్తున్న మారణహోమంలో ఎంతో మంది పిల్లలు అశువులు బాస్తున్నారు. మన దేశంలో పసిమొగ్గలపై అత్యాచారం జరిపి హత్యలు చేస్తున్నారు. ఆగస్టు 12 సోమవారం అన్నమయ్య జిల్లాలో బాలిక పరువు హత్యకు గురైంది. ఇవన్నీ పిల్లలపై జరుగుతున్న అకృత్యాలే! ఈ దేశం, ఆ దేశం అనే బేధం లేకుండా ప్రపంచవ్యాప్తంగా పిల్లలు హానికి, వివిధ రకాల హింసకు, అనేక రకాలుగా శారీరక, మానసిక హింసకు గురవుతున్నారు.

ఇవన్నీ చూస్తే మనమున్నది ఆధునిక సమాజంలోనేనా? లేదా ఆటవిక సమాజంలోనా? అనే సందేహం కలుగుతుంది. నేటి పిల్లలే భవిష్యత్ నిర్మాతలని మనకు తెలియదా? లేక తెలిసే చేస్తున్నామా? దేశాల మధ్య ఆధిపత్య పోరులో ఎక్కువగా బలవుతున్నది పిల్లలనేది కాదనలేని నిజం. లైంగిక వేధింపులు, దోపిడీ, అక్రమ రవాణా, అపహరణ ఇవి నేడు ప్రపంచ వ్యాప్తంగా పిల్లలు ఎదుర్కొంటున్న అకృత్యాలు. ఈ మధ్యన ఇజ్రాయెల్ గాజా నగరంలో ఉన్న చాలా పాఠశాలల మీద దాడులు జరుపుతూనే ఉంది. దీని కారణాన అభంశుభం ఎరుగని పిల్లలు బలైపోతూనే ఉన్నారు. ఇది అంతర్జాతీయ యుద్ధ నియమాల ఉల్లంఘన కిందకే వస్తుంది. 7 అక్టోబర్ 2023 నాటి నుండి నేటి వరకూ పాలస్తీనాలో సుమారు 21,000 మంది పిల్లలు చనిపోయారు. వందల మంది పిల్లలు భవనాల దిగువన శిథిలమైపోయారు. అనేక మంది గాయాల పాలయ్యారు. ఎంతో మంది వారి తల్లిదండ్రులకు దూరమయ్యారు. అలాగే ఉక్రెయిన్ మీద రష్యా కొనసాగిస్తున్న యుద్ధంలో కూడా సుమారు రెండు వేలకు పైగా పిల్లలు మరణించారు. ఇంకా సూడాన్ లాంటి దేశాలలో అంతర్గత పోరులో చాలా మంది పిల్లలు బలైపోతున్నారు. ఈ రోజు ప్రపంచ వ్యాప్తంగా సంఘర్షణ ప్రాంతాలలో నివసిస్తున్న సుమారు మూడు కోట్లకు పైగా పిల్లలు అధిక స్థాయి ఒత్తిడిని అనుభవిస్తున్నారని, తేలికపాటి నుండి మితమైన మానసిక ఆరోగ్యాన్ని కలిగి ఉన్నారని, అదనంగా ఏడు లక్షల మంది పిల్లలు తీవ్రమైన మానసిక ఆరోగ్య రుగ్మతలకు గురవుతున్నారని అంతర్జాతీయ నివేదికలు తెలుపుతున్నాయి. వీటి మూలాన వారు పాఠశాలలకు దూరమైపోతున్నారు.

అనేక రోగాలకు దగ్గరవుతున్నారు. గాజాలో విద్య పూర్తిగా లేకపోవడంతో 6,25,000 మంది పిల్లలు పాఠశాలకు దూరంగా ఉన్నారు. ఐదేళ్లలోపు పిల్లలందరూ పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. ఆహార అభద్రత లేదా అధ్వానమైన సంక్షోభ స్థాయిలను ఎదుర్కొంటున్నారు. నిరంతర బాంబు దాడులు, ఆంక్షలు, ఆహారం, నీటికి అత్యంత పరిమితమైన ప్రాప్యతతో పోషకాహార లోపం విపరీతమైన పరిస్థితులను సృష్టించాయి. గాజాలో దాదాపు పిల్లలు అందరు కరువు బారిన ఉన్నారు. ఈ జూన్ నాటికి ఉక్రెయిన్‌లో పిల్లలు నాలుగు విద్యా సంవత్సరాలు కోల్పోయారని, దేశ వ్యాప్తంగా దాదాపు పది లక్షలకు పైగా పిల్లలు అభద్రత కారణంగా వ్యక్తిగతంగా నేర్చుకోలేకపోతున్నారని యునిసెఫ్ తెలిపింది. ఉక్రెయిన్‌లోని దాడులు పిల్లల మానసిక, ఆరోగ్యం, శ్రేయసును హానికరంగా ప్రభావితం చేశాయి. పిల్లలలో సగం మంది నిద్ర లేమితో ఇబ్బందిపడుతున్నారు. ఐక్యరాజ్య సమితి బాలల హక్కులు పుస్తకాల్లో తప్ప నిజజీవితంలో మాత్రం అమలు కావడం లేదు. అంతర్జాతీయ స్థాయిలో పిల్లలకోసం అనేక సంస్థలు ఉన్నా ఏమి లాభం? కేవలం చర్చించడానికి, నీతులు చెప్పడానికి మాత్రమే ఇవి వున్నాయా? ఈ విషయాలన్నీ పెద్దన్న దేశానికి తెలియదా? లేదా వాళ్లకు తెలిసే జరుగుతుందా? నిజాలు బహిరంగ రహస్యాలే ! ఇరాక్‌లో బాలికల కనీస వివాహ వయసును తొమ్మిది సంవత్సరాలకు తగ్గించాలని అక్కడ ప్రభుత్వం భావిస్తోంది. దేశ పర్సనల్ స్టేటస్ లా ను సవరించాలని ఇరాక్ న్యాయ మంత్రిత్వ శాఖ ప్రతిపాదించిన ఈ వివాదాస్పద బిల్లు ప్రయత్నిస్తోంది. జులై చివరిలో చట్టసభ సభ్యుల నుండి పెద్ద ఎత్తున అభ్యంతరాల రావడంతో ప్రతిపాదిత మార్పులను పార్లమెంటు ఉపసంహరించుకుంది. ఛాంబర్‌లో గణనీయమైన ఆధిపత్యం ఉన్న ప్రభావవంతమైన షియా కూటముల మద్దతు పొందిన తరువాత ఆగస్టు 4 న జరిగిన సమావేశాల్లో ఈ బిల్లు తిరిగి కనిపించింది. ప్రస్తుతం 1959 పర్సనల్ స్టేటస్ చట్టం ప్రకారం బాలికల చట్టబద్ధ వివాహ వయస్సు 18 ఏళ్లుగా ఉంది. ఇరాక్‌లో రాచరికం పతనమైన తరువాత ఈ చట్టం కుటుంబ విషయాలను నిర్ణయించే అధికారాన్ని మత పెద్దల నుండి ప్రభుత్వానికి, దేశంలోని న్యాయ వ్యవస్థకు మార్చింది. ఇరాక్‌లో 28% మంది అమ్మాయిలకు 18 ఏళ్లు నిండక ముందే పెళ్లిళ్లు అయ్యాయని యూనిసెఫ్ తెలిపింది. ప్రతిపాదిత బిల్లులో వివాహం, విడాకులు, పిల్లల సంరక్షణ వంటి కుటుంబ విషయాలకు సంబంధించి నిర్ణయాలు తీసుకునే అధికారాన్ని మతపరమైన అధికారులు లేదా పౌర న్యాయ వ్యవస్థలో ఒక దాన్ని ఎంచుకోవడానికి పౌరులకు ఈ బిల్లు అనుమతిస్తుంది. ఈ ప్రతిపాదిత బిల్లుకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా ప్రజలు ఇప్పటికే నిరసనలు చేపట్టారు. ఇది వారసత్వం, విడాకులు, పిల్లల సంరక్షణ వంటి రంగాలలో హక్కులను హరిస్తుందని ఆందోళన చెందుతున్నారు. ఈ బిల్లు ఆమోదించినట్లయితే బాల అత్యాచారాలను చట్టబద్ధం చేసినట్లేనని మహిళా హక్కుల న్యాయవాదులు ఆందోళన చెందుతున్నారు. ఈ మార్పు మహిళల హక్కులకు భంగం కలిగిస్తుందని, దేశంలోని పితృస్వామ్య సమాజంలో బాల్య వివాహాలు పెరగడానికి దారితీస్తుందని వారు హెచ్చరిస్తున్నారు. దురదృష్టవశాత్తూ ఈ చట్టాన్ని సమర్థించే పురుష ఎంపిలు మైనర్‌ని పెళ్లి చేసుకోవడంలో తప్పేముందని అడుగుతున్నారు. మన దేశంలో జాతీయ నేర గణాంక సంస్థ (నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో) ఇటీవల విడుదల చేసిన గణాంకాల ప్రకారం గత రెండేళ్లలో పిల్లలపై నేరాలు 26% పెరిగాయి. దేశ వ్యాప్తంగా 2020 సం.లో చిన్నారులపై నేరాలకు సంబంధించి 1.28 లక్షల కేసులు నమోదు చేయగా, 2022 సం.లో 1.62 లక్షలకు పైగా కేసులు నమోదయ్యాయి. ప్రతి లక్ష మంది పిల్లల జనాభాకు నమోదైన నేరాల రేటు 2021లో 33.6 తో పోలిస్తే 2022లో 36.6 గా ఉంది. 2022లో 83,350 మంది పిల్లలు తప్పిపోయారు. వీరిలో 20,380 మంది బాలురు, 62,946 మంది బాలికలు, 24 మంది ట్రాన్స్‌జెండర్లు.




## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా కలెక్టర్**
**- పారిశుధ్య కార్యక్రమాలను క్రమం తప్పకుండా చేపట్టాలి**



వెంకటాపురం, ఆగస్టు 16 (తీన్మార్ న్యూస్): సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, వాటి నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులకు సూచించారు. శుక్రవారం ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పేషేంట్ల కు అందే వైద్య సౌకర్యాలు ను వారిని అడిగి తెలుసుకున్నారు. డ్యూటీ మెడికల్ ఆఫీసర్లతో మాట్లాడారు. అలాగే జ్వరాల బారిన పడి చికిత్స పొందుతున్న పేషెంట్లను వారికి అందే వైద్య సదుపాయాలు కే షీట్లు పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీజనల్ వ్యాధుల నివారణకు సంబంధించిన మందులను అందుబాటులో ఉంచాలని, వ్యాధుల పరిస్థితిపై రోజువారీగా నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. డెంగీ కేసు నమోదైన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని, పరిస్థితిని ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలని, అన్ని ఇండ్లు, సంస్థల్లో కార్యక్రమాన్ని చేపట్టి, నిల్వ ఉన్న నీటిని బయట పారబోసి దోమలు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం నూగురు గ్రామంను సందర్శించి ఇంటింటి పరిసరాలను ఆకస్మిక తనిఖీ చేశారు. విష జ్వరాలు రాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పలు సూచనలు చేశారు. గ్రామంలో పరిసరాల పరిశుభ్రత, మురికి నీటి గుంతలు, నిర్మూలన, డ్రైనేజీ పూడిక లు చెత్తాచెదారం తదితర అంశాలపై ఆయా గృహస్థులకు అవగాహన కల్పించి, వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, దోమల బారిన పడకుండా మురికి నీటి గుంటలను నిర్మూలించేందుకు, చెత్తాచెదారాన్ని ఎప్పటిక ప్పుడు శుభ్రం చేయాలని కోరారు. అలాగే డ్రైనేజీ వ్యవస్థ పూడిక తీత తదితర పనులను బ్లీచింగ్ పౌడర్, క్లోరినేషన్ చేయించాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశాలు జారి చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామస్తులు పరిసరాల పరిశుభ్రతతో ముందుకు సాగాలన్నారు. అనంతరం తాహసిల్దార్ కార్యాల యంలో అధికారులతో సమావేశం నిర్వహించి రికార్డులను పరిశీలించారు. మండలంలో వివిధ అంశాలు, భూములు రేషన్ కార్డులు, నిత్యవసర వస్తువులు, భూములు, ఇతర ప్రజా పాలన అంశాలపై తహసీల్దార్ ను అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో మండల తాహసిల్దార్ లక్ష్మి రాజయ్య, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేంద్రప్రసాద్, డిప్యూటీ తాహ సిల్దార్ మహేందర్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ మల్లయ్య, మెడికల్ ఆఫీసర్లు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళా శక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి**
**జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్**



ములుగు జిల్లా, ఆగస్టు 16 (తీన్మార్ న్యూస్): ఇందిరా మహిళా శక్తి పథకాన్ని వినియోగించుకొని మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సెర్ఫ్, స్త్రీనిధి సిబ్బందికి మహిళా శక్తి కార్యక్రమం అమలుపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. పాల్గొని సమర్ధవంతంగా నిర్వహించుటకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ఇందిరా మహిళా శక్తి పథకం ముఖ్య ఉద్దేశమని, ఈ పథకాన్ని జిల్లాలో దిగ్విజయంగా నెరవేర్చాలని సూచించారు. స్వయం సహాయ సంఘాల ద్వారా పలు రకాల సూక్ష్మ పరిశ్రమలు, వ్యాపారాలను ప్రోత్సహించి సంఘాలలో సభ్యులుగా ఉన్న మహిళల ఆర్థిక స్వావలంబనకు సహకరించడం, మహిళల సామాజిక భద్రత కోణంలో సంఘాలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకొందన్నారు. మహిళలు వ్యాపారం ప్రారంభించే ముందు తమ వద్ద ఉత్పత్తి అయ్యే వస్తువుల మార్కెటింగ్ పై అవగాహన పెంచుకోవాలన్నారు. వ్యాపార రుణాలు సకాలంలో చెల్లించాలన్నారు. డిమాండ్ ప్రతిపాదికన ఏర్పాటు చేస్తే ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం పౌల్ట్రీ ఫారాలు, పాడి పశువుల యూనిట్లు, కోళ్ల ఫారాలు, మిల్క్ పార్లర్లు, చేపల విక్రయ కేంద్రాలు, మైక్రో ఎంటర్ప్రైజెస్, స్టిచ్చింగ్ సెంటర్, మీసేవ, ఈవెంట్ మేనేజ్మెంట్, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, కష్టం హైరింగ్ సెంటర్, కామన్ ప్రాసెసింగ్ సెంటర్స్, వంటి 14 యూనిట్లను స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసుకొనుటకు అవగాహన కల్పించి, ఈ సెక్టార్లలో జీవనోపాధి కల్పించుటకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, డి ఆర్ డి ఓ సంపత్ రావు, లీడ్ బ్యాంక్ మేనేజర్ జయ ప్రకాష్, సంబంధిత శాఖల అధికారులు, అన్ని మండలాల డిపిఎం, ఏపీఎం, సీసీలు, వివోలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలలో పిల్లల ఎదుగుదలను పర్యవేక్షించాలి

**- గర్భిణీ స్త్రీలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి**
**- జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్**




ములుగు జిల్లా, ఆగస్టు 16 (తీన్మార్ న్యూస్): జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో ఉన్న పిల్లల ఎదుగుదలను పక్కాగా పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో మహిళా శిశు దివ్యాంగుల సంక్షేమ శాఖ పనితీరు పై జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. అంగన్ వాడి కేంద్రాల పనితీరు, అంగన్వాడి కేంద్రాల ద్వారా అందుతున్న సేవలు లబ్ధిదారుల వివరాలు, పూర్వ విద్యా కేంద్రాల ఏర్పాటుకు అంగన్వాడీ టీచర్లకు అందించిన శిక్షణ మొదలగు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అంగన్వాడి కేంద్రంలోని పిల్లల ఎదుగుదలను పూర్తిస్థాయిలో పర్యవేక్షించాలని, పిల్లల ఎదుగుదల పర్యవేక్షణలో అవసరమైతే సిబ్బందికి శిక్షణ అందించాలని అన్నారు. బరువు తక్కువ ఉన్న పిల్లలు, ఎదుగుదల లేని పిల్లలను గుర్తించి వారికి అవసరమైన అదనపు పౌష్టికాహారం అందజేయాలని కలెక్టర్ సూచించారు. అంగన్వాడి కేంద్రాలలో సామ్ (బరువు తక్కువ), స్టంట్ (ఎత్తు తక్కువ) పిల్లలకు ప్రభుత్వ ఆదేశాల మేరకు బాలామృతం ప్లస్ పోషకాహారం అందజేయాలని కలెక్టర్ తెలిపారు. పిల్లల ఎదుగుదలను రెగ్యులర్ గా మానిటర్ చేయాలని, అంగన్ వాడి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడి కేంద్రాలను పూర్వ విద్యా కేంద్రాలుగా (ప్రీ స్కూల్) గా ప్రభుత్వం తీర్చిదిద్దిందని, ప్రతి అంగన్వాడి కేంద్రంలో విద్యార్థులకు ప్రీస్కూల్ పాఠ్యాంశాలు సిలబస్ తూచా తప్పకుండా అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం అందించిన కరదీపిక, ప్రియదర్శిని ప్రకారం పిల్లలకు పాఠ్యాంశాల సిలబస్ బోధన జరగాలని అన్నారు. ప్రీ స్కూల్ నిర్వహణను సూపర్వైజర్లు నిరంతర తనిఖీలతో పర్యవేక్షించాలని, అంగన్వాడి టీచర్లకు అవసరమైన శిక్షణ, సలహాలు ఎప్పటికప్పుడు అందించాలని, పిల్లలకు వినూత్న పద్ధతులలో పాఠ్యాంశాలు బోధించే అంశం లో అంగన్వాడీ టీచర్లచే అవసరమైన యాక్టివిటీస్ చేయించాలని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో గర్భిణీ స్త్రీలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని, గర్భిణీ స్త్రీలు రెగ్యులర్ గా అంగన్వాడి కేంద్రానికి వచ్చి పౌష్టికాహారం తీసుకుంటున్నారా లేదా అనే అంశాన్ని సూపర్వైజర్ పర్యవేక్షించాలని, గర్భిణీ స్త్రీలు రాని పక్షంలో దానికి గల కారణాలను తెలుసుకుంటూ వారిని ఫాలో అప్ చేయాలని కలెక్టర్ సూపర్ వైజర్ లకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణ లత లెనినా, సిడిపిఓలు, సూపెర్వైసర్స్, పోషణ అభియాన్ సిబ్బంది సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్**

తాడ్వాయి, ఆగస్టు 16 (తీన్మార్ న్యూస్):లి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. శుక్రవారం ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని జనగలంచ గుత్తి కోయ హ్యాపీడేషన్ జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సందర్శించి పరిసరాలను పర్షిలించారు. గుడారాలకు వెళ్లి గర్భిణీ స్త్రీలను, బాలింతలను ప్రభుత్వం నుంచి సరఫరా చేసే పోషక ఆహారం పదార్థాలు అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి సెంటర్ ను తనిఖి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గుత్తి కోయ గుంపు పెద్ద లతో ఎప్పటి నుండి, ఎంత మంది నివసిస్తున్నారు. ప్రభుత్వం నుంచి అందుతున్న సేవలు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. హ్యాబిటేశన్ పరిధి లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వర్షపు, మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలనీ సూచించారు.

## అంత్యక్రియలో పాల్గొన్న మక్తల్ ఎమ్మెల్యే





ఆత్మకూర్, ఆగస్టు 16 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూర్ మండల కేంద్రానికి చెందిన పలువురు గురువారం రోజు హైదరాబాదు లో ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మరణించడం జరిగింది. శుక్రవారం రోజువారి అంత్యక్రియలో మక్తల్ నియోజక వర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి పాల్గొని వారి పార్థివ దేహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వీరి వెంట తెలంగాణ రాష్ట్ర కల్లుగీత డిపార్ట్మెంట్ కేశం నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే రేవూరి




దామర, ఆగస్టు 16 (తీన్మార్ న్యూస్): హన్మకొండ జిల్లా దామర మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉదయం 9:30 కావస్తుండడంతో వైద్యాధికారులు విధులకు హాజరు కాకపోవడంతో ఫోన్ లో వైద్యాధికారులతో మాట్లాడి ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## కేయు సైన్సు విభాగాల డీన్ గా ఆచార్య గుగులోత్ హనుమంత్

**ఆదేశాల జారిచేరిన వైస్ ఛాన్సలర్ ఇంచార్జ్ వాకాటి**



హన్మకొండ జిల్లా కేయు, ఆగస్టు 16 (తీన్మార్ న్యూస్): కాకతీయ విశ్వవిద్యాలయ సైన్సు విభాగాల డీన్ గా రసాయన శాస్త్ర విభాగ ఆచార్యులు ఆచార్య గుగులోత్ హనుమంత్ ను వైస్ ఛాన్సలర్ ఇంచార్జ్ కరుణ వాకాటి ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి ఉత్తర్వులు జారీచేసారు, ఆచార్య హనుమంత్ విశ్వవిద్యాలయం లో 22 సంవత్సరాల బోధనా, 10 సంవత్సరాల పరిశోధన అనుభవం ఉన్న ఆచార్య హనుమంత్ విశ్వవిద్యాలయ వసతి గృహ సంచాలకులు గా, రసాయన శాస్త్ర విభాగ అధిపతి గా, పాఠ్య ప్రణాళిక అధ్యక్షులు గా, యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్సు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గా, యూనివర్సిటీ పి.జి.కళాశాల, జనగాం ప్రిన్సిపాల్ గా పని చేసారు, ప్రస్తుతం అకాడమిక్ ఆడిట్ డీన్ గా ఉన్నారు, ఆచార్య హనుమంత్ ప్రస్తుత సైన్సు విభాగాల డీన్ ఆచార్య పి.మల్లారెడ్డి నుంచి బాధ్యతలు స్వీకరిస్తారు, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య హనుమంత్ ను అబినందించారు.

# మండలానికి సౌకర్యాలు ఏర్పాటు చేయాలి

### రెవెన్యూ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే జీఎంఆర్ మండల నాయకులు

### మండలానికి పలు సమస్యలపై వినతి పత్రం



మహబూబ్ నగర్ జిల్లా, ఆగస్టు 16 (తీన్మార్ న్యూస్): మహబూబ్ నగర్ జిల్లా కౌకుంట్ల మండల కేంద్రానికి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి. సెక్రటేరియట్ లో కౌకుంట్ల మండల కాంగ్రెస్ నాయకులు తదితరులతో కలిసి రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కలసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా కౌకుంట్ల మండలం కాగితాలకే పరిమితమైందే తప్ప మండల కేంద్రంలో,ఎంపీడీవో ఆఫీస్,పోలీస్ స్టేషన్ తదితర ప్రభుత్వ కార్యాలయాలు నెలకొల్పలేదని, పైగా మండలం సంబంధించి గత బిఆర్ఎస్ ప్రభుత్వం గెజిట్ పై నోటిఫై చేయకపోవడంతో ఎమ్మార్వో తదితర ప్రభుత్వ అధికారులకు గత సంవత్సర కాలంగా జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండడంతో మండలం సంబంధించి గెజిట్ పై నోటిఫై చేసి, ఎంపీడీవో ఆఫీస్,పోలీస్ స్టేషన్ తదితర ప్రభుత్వకార్యాలయాలను కౌకుంట్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలని మంత్రిని మండల కాంగ్రెస్ నాయకులతో కలసి వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే జియంఆర్. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి, కౌకుంట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, మరియు పలువురు మండల కాంగ్రెస్ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాండవుల గుట్టలు ఎంతో ప్రసిద్ధి చెందినవి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### పాండవుల గుట్టలను పర్యాటకంగా అభివృద్ధి చేస్తాం

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఆగస్టు 16 (తీన్మార్ న్యూస్): పాండవుల గుట్టలు ఎంతో చారిత్రాత్మక మైనవని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. ఈ నెల 20 న మంత్రుల పర్యటన నేపథ్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధికారులతో కలిసి పాండవుల గుట్టలలో పర్యటించి గుట్టలపై గల పాండవుల గుహ, కుంతి గుహ, మేకల బండ, ముంగిస బండ, కోట కట్టలు, పురాతన గుహ, శిలతోరణంలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ఈనెల 20 న మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ భూపాలపల్లి నియోజక వర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొననున్నారని తెలిపారు. మొదటగా కొడవటంచ లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన, భూగులోని గుట్ట, పాండవుల గుట్టలు సందర్శన వాటి పర్యాటక అభివృద్ధి వసతుల కల్పన కోసం పర్యవేక్షణ, మైలారం వద్ద గల సున్నపు రాతి గుహలు అభివృద్ధికి పరిశీలన, ఘనప సముద్రం చెరువు, కోటగుళ్లు అభివృద్ధికి మంత్రులు పరిశీలించ నున్నారని అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ



పాండవుల గుట్టలు చారిత్రాత్మకంగా ఎంతో విశిష్టత పొందినవని గతంలో జియాలజిస్టులు పాండవుల గుట్టలను సందర్శించి పరిశోధనలు జరిపారని ఆసియాలోనే మొట్టమొదటి ఇసుక రాతి గుట్టలు అని హిమాలయాలకు ముందే ఇవి ఏర్పడ్డాయని వారు విశ్లేషించారని అన్నారు. ఈ నెల 20న మంత్రుల పర్యటన సందర్భంగా పాండవుల గుట్ట అభివృద్ధికి కావాల్సిన రోడ్డు మరమ్మత్తులు, గుట్ట చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు, రెయిలింగ్ , గుట్టలోని లోయల వద్ద ర్యాంపులు , వాటర్ ట్యాంక్, చిల్డ్రన్ పార్కు, కాటేజిలు , ఓపెన్ ప్లేస్ లో, నడక మార్గంలో బెంచిల ఏర్పాటు మంచి నీటి నల్లాలు , బుగులోని వెంకటేశ్వర స్వామి దేవస్థానం నుండి కిందకి దిగేందుకు ప్రత్యేక మార్గం ఏర్పాటుకు ప్రతిపాదనలు అందిస్తామని తెలిపారు. అటవీ శాఖ ద్వార శిక్షణా పొందిన గైడ్స్ ను నియమించి మంత్రుల పర్యటన లో పాండవుల గుట్ట చరిత్రను వివరించాలని, పెయింటింగ్, గుట్టలు సంబంధించిన ఎగ్జిబిషన్ ,సైన్ బోర్డు లు ఏర్పాటు చేయాలని. సర్వే నిర్వహించి పాండవుల గుట్ట లకు సంబంధించిన మ్యాప్ ను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అటవీ అధికారి నరేష్, ఎంపీడీవో, తహసిల్దార్, తదితరులు పాల్గొన్నారు.

# బండారుపల్లి జంక్షన్ వద్ద రాంగ్ రూట్లో వెళ్లవద్దు

### యూటర్న్ తీసుకోవాల్సిందిగా పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లెక్సీ ఏర్పాటు






ములుగు, ఆగస్టు 16 (తీన్మార్ న్యూస్): హన్మకొండ నుండి గాని, బండారుపల్లి నుండి గాని వచ్చే వాహనదారులు ములుగు ప్రభుత్వ ధవాఖానకు వెళ్లుటకు గాని, పత్తిపల్లి - దేవగిరిపట్నం రోడ్డు వైపుకు వెళ్లుటకు గాని బండారుపల్లి జంక్షన్ వద్ద రాంగ్ రూట్ లో వెళ్లవద్దని వారు కొంచెం ముందుకు వెళ్లి డివైడర్ వద్ద (పాత తెలంగాణ తల్లి విగ్రహం) వద్ద యూ టర్న్ తీసుకొని రావాల్సిందిగా తెలియజేస్తూ ఫ్లెక్సీ ఏర్పాటు చేయడం జరిగింది. పత్తిపల్లి-దేవగిరిపట్నం-జగ్గన్నపేట ల వైపు నుండి వచ్చు వాహనదారులు ఏవరైనా ములుగు టౌన్ లోపలికి బస్ స్టాండ్ ఏరియా కు వెళ్లుటకొరకు ప్రభుత్వదవాఖాన దగ్గర రైట్ టర్న్ తీసుకొని రాంగ్ రూట్ లో రావద్దని వారు లెఫ్ట్ టర్న్ తీసుకొని బండారుపల్లి జంక్షన్ వద్ద యూ టర్న్ తీసుకొని వెళ్లాలని సూచిస్తూ ఫ్లెక్సీ లు ఏర్పాటు చేయడం జరిగింది. - ఇట్టి ట్రాఫిక్ నియమాలు పాటించి యాక్సిడెంట్ ల నివారించుటలో అందరూ పలుపంచుకొని-బాధ్యతగా మెలగాలని కోరుతూ ఒకవేళ ఎవరైనా ఇట్టి నిబంధనలను ఉల్లంఘించి నట్లైతే చట్టపరంగా కేస్ లు నమోదు చేయుట - జరిమానా విధించటం జరుగుతుందని తెలియజేస్తున్నాము.

# నిబంధనలు పాటించని ఆసుపత్రిల పై కఠిన చర్యలు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హెచ్చరిక




వరంగల్ జిల్లా, ఆగస్టు 16 (తీన్మార్ న్యూస్): జిల్లాలో నిబంధనలు పాటించని ఆసుపత్రిల పై కఠిన చర్యలు తీసుకొంటామని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా స్థాయి ప్రైవేట్ క్లినికల్ ఎస్టాబ్లిషమెంట్ ఆక్ట్, డెంగ్యూ కేసుల నివారణపై జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ సత్య శారదా చైర్మన్ హోదాలో హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రైవేట్ క్లినిక్కులు, పోలీ క్లినికులు హాస్పిటల్స్ తప్పనిసరిగా నియమ నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో తీసుకున్న ముఖ్య నిర్ణయాలు.

జిల్లాలోని అన్ని క్లినిక్కులు, పోలీ క్లినిక్కులు, ల్యాబ్లు, ఆస్పత్రులు, వెల్నెస్ సెంటర్లు, ఫిజియోథెరపీ సెంటర్లు, నేత్ర క్లినిక్‌లు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి, అలాగే జిల్లాలోని ఆయుర్వేద, యునాని, హోమియో, సిద్ధ, యోగ, నేచురోపతి వంటి అన్ని ఆస్పత్రులు, క్లినిక్కులు కూడా తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని లేనిచో పెనాలిటీ, సీజ్ చేయడం, అటువంటి క్లినిక్కులు, ఆసుపత్రలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోబడునని తెలిపారు.

# ప్రభుత్వ ఆస్తులను గుర్తించి ప్రజా ప్రయోజనాలకకు కృషి చేస్తా

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రకటన



దామెర, ఆగస్టు 16 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ భూములను, ఆస్తులను గుర్తించి ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడేలా కృషి చేస్తానని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. దామెర మండల కేంద్రంలో గల ప్రభుత్వ భూములను శుక్రవారం అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. గత పాలకుల నిర్లక్ష్యం వలన కొన్ని ఆస్తులు భూములు విధ్వంసానికి గురైనదని, వాటిని తిరిగి ఉపయోగించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ భూములను గుర్తించి,నూతన ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాలకు అనుగుణంగా నివేదికలు తయారు చేయాలన్నారు. ల్యదల్ల గ్రామ సమీపంలో నిరుపయోగంగా ఉన్న భవనాలను తిరిగి వాడకంలోకి తెచ్చి ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు అనుగుణంగా వాడుకోవాలన్నారు.

# అభయ ఆంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ



### భూమి పూజ చేసిన శాసనసభ్యులు వాకిటి శ్రీహరి

ఆత్మకూర్ ), ఆగస్టు 16 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం పిన్నంచర్ల గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి శివ మారుతి వారి దేవాలయ పునర్నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ నుండి 40 లక్షల రూపాయలు మంజూరు కావడం జరిగింది.గ్రామ ప్రజల సహకారంతో 10 లక్షల రూపాయలు జమ చేసి మొత్తం 50 లక్షల రూపాయలతో నూతన అభయ ఆంజనేయ స్వామి శివ మారుతి దేవాలయ నిర్మాణం చేయనున్నారు. ఇట్టి పునర్నిర్మాణానికి మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి, దేశాయి ప్రకాష్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ హైకోర్టు సీనియర్ న్యాయవాది అడ్వకేట్ జనరల్ దేశాయి ప్రకాష్ రెడ్డిప్రత్యేక పూజలు నిర్వహించి భూమి పూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పిన్నంచర్ల రైతుల పంట పొలాలకు చివరి ఆయకట్టు వరకు నీటిని అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామంలోని సమస్యలపై చర్చించారు. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘ అధ్యక్షులు కేశం నాగరాజు గౌడ్, వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి అయూబ్ ఖాన్,గ్రామ పెద్దలు చంద్రశేఖర్ రెడ్డి,మక్తల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తులసిరాజ్ యాదవ్, నల్గొండ శ్రీనివాసులు అరుణ్ కుమార్, మనివర్ధన్ రెడ్డి,రామలక్ష్మారెడ్డి, ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి,గ్రామ అధ్యక్షులు హుజూర్ రాములు, బి.కాజన్న, సత్యన్న,ఆంజనేయులు, బాలకృష్ణ, మన్మోహన్, శ్రీకాంత్, శ్రీను, జగన్మోహన్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# శాయంపేట హాస్టల్లోనే మంగపేట్ హాస్టల్ విద్యార్థులు..!

### - అరాకొరా వసతులతో తీవ్ర ఇబ్బందులు

### వాట్స్ ఆప్ గ్రూప్లలో నన్ను జాయిన్ చేయండి: ఎంఎల్ఏ గండ్ర

### - ఎంఎల్ఏకి వినతి అందజేసిన క్రాంతి కుమార్ బీఎస్ఎన్ అధ్యక్షులు



శాయంపేట, ఆగస్ట్ 16 (తీన్మార్ న్యూస్): మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే ఎంజెపి గురుకుల పాఠశాల ప్రారంభించబడి 25 సంవత్సరాలు పూర్తి అయినందున శాయంపేట మండల కేంద్రంలో ఎస్వికేకే ఫంక్షన్ హాల్ లో సిల్వర్ జూబ్లీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చేసినటువంటి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావుకి బహుజన సంక్షేమ సంఘం బిఎస్ఎస్ ఆధ్వర్యంలో ఎంజెపి శాయంపేట హాస్టల్లో ఉన్న సమస్యల గురించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా బహుజన సంక్షేమ సంఘం బి ఎస్ ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మారపల్లి క్రాంతి కుమార్ మాట్లాడుతూ శాయంపేట ఎంజెపి గురుకుల పాఠశాలలో అనేక సమస్యలు ఉన్నాయని, ముఖ్యంగా (ఎంజెపి) గురుకుల పాఠశాల యందు, మంగపేట (ఎంజెపి)హాస్టల్ విద్యార్థులు శాయంపేట (ఎంజెపి) హాస్టల్లో కొనసాగించడం వల్ల విద్యార్థులు పరిమితికి మించి ఉండటంతో శాయంపేట (ఎంజెపి) గురుకుల హాస్టల్ లో విద్యార్థులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు. గత ప్రభుత్వంలో గురుకుల హాస్టల్ లో అనేక సమస్యలు ఉన్నప్పటికీ ఎన్నోసార్లు అప్పటి ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ హాస్టల్ సమస్యలు పట్టించుకోలేదని, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం అయినా హాస్టల్లో ఉంటున్న విద్యార్థుల సమస్యలపై దృష్టి సారించి విద్యార్థుల సమస్యలపై తక్షణమే చర్యలు తీసుకొవాలనీ ఈ సందర్భంగా మారపల్లి క్రాంతి కుమార్ అన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే అయినటువంటి గండ్ర సత్యనారాయణ రావు స్పందిస్తూ శాయంపేట ఎంజెపి గురుకుల పాఠశాల విద్యార్థుల సమస్యలు తక్షణమే పరిష్కరిస్తానని అంతేకాకుండా భూపాలపల్లి నియోజకవర్గంలో ఉన్నటువంటి విద్యార్థుల సమస్యలు పరిష్కారం చూపుతానని, ప్రతి గురుకుల హాస్టల్లో లైబ్రరీలు ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు.

రానున్న రోజుల్లో ఉన్న అన్ని గురుకుల హాస్టల్స్ ఒకే కాడ ఉండే విధంగా ఇంటిగ్రేటెడ్ హాస్టల్ భవనాలను ఏర్పాటు చేస్తానని తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గం ఉన్న పాఠశాలకు ఎమ్మెల్యే నిధులు 10 కోట్ల రూపాయలు నుండి నాలుగు కోట్ల 50 లక్షలు విద్యా వ్యవస్థకు ఖర్చు చేశారని అన్నారు. శాయంపేట మండలానికి అంబులెన్స్ కోసం ఎమ్మెల్యే నుండి నిధులు ఇచ్చినప్పటికీ అధికారుల జాప్యం వల్ల ఆలస్యం అవుతుందని తెలియజేశారు. వెంటనే ప్రతి సమస్యను పరిష్కారం చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్, నాయకులు మారేపల్లి విజయ్ కుమార్ మారపెల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సేవ్ బంగ్లాదేశ్ హిందుస్

### బంగ్లాదేశ్ హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసన

### పట్టణంలో ఐక్య హిందూ సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ




నేరేడుచర్ల, ఆగస్టు 16 (తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల పట్టణ చౌరస్తా బంగ్లాదేశ్ లో హిందువులపై దాడిని నిరసన హిందూ సంఘాలు ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని పలువురు మాట్లాడుతూ బంగ్లాదేశ్ హిందువులకు సంఘీభావం తెలుపుతూ తక్షణమే దాడులను జరగకుండా ఐక్యమత్యంతో బంగ్లాదేశ్ లో హిందువులపై కక్ష సాధింపు చర్యను మానుకోవాలి కోరారు. ఈ కార్యక్రమానికి ఐక్య హిందూ సంఘాలు నేరేడుచర్ల హిందూ సంఘాల నాయకుడు పాల్వాయి రమేష్, మెట్టు వేణుగోపాల్ రెడ్డి, హుజూర్నగర్ బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీలత రెడ్డి, ధనుంజయ నాయుడు, బిజెపి మండల నాయకులు సత్యనారాయణ రెడ్డి , ప్రార్థన బోయిన విజయ్, విజయ్ మాశెట్టి మోహన్, చామకూరి వీరయ్య, నోముల మల్లేశం, శ్రీనివాస్ రెడ్డి రాచకొండ శేఖర్, పిచ్చిరెడ్డి వెంకటేశ్వర్లు శ్రీనివాసరెడ్డి చిలక రాజు శీను, వెంకట్, ఇంజమూరి రాములు జూలూరు అశోక్ నరేందర్, గరిడేపల్లి పాలకీడు నేరేడుచర్ల హిందూ సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలి: సిపిఐ

వనపర్తి నియోజకవర్గం, ఆగస్టు 16 (తీన్మార్ న్యూస్): వనపర్తి పట్టణ పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇండ్లను నిర్మించి ఇవ్వాలని, పలు ప్రజా సమస్యలను పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కే.విజయ రాములు డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఐ జిల్లా ఆఫీసులో సిపిఐ పట్టణ నిర్మాణ కౌన్సిల్ విస్తృతస్థాయి సమావేశం, గోపాలకృష్ణ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా విజయ రాములు పాల్గొని మాట్లాడారు. 2008 భూ పోరాటంలో పట్టణంలో అర్హులైన 685 మంది పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చారని, ఇంతవరకు ఇండ్లు నిర్మించలేద న్నారు. వీరు కాక చాలామంది అర్హులైన పేదలు ఉన్నారని అందరికీ న్యాయం చేయాలన్నారు. ప్రభుత్వంకొత్త రేషన్ కార్డులు ప్రకటించిందని వెంటనే ఇవ్వాలన్నారు. గత ప్రభుత్వం లో రేషన్ కార్డులకు దరఖాస్తులు స్వీకరించి, కార్డులు ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో దరఖాస్తులను స్వీకరించారని విచారించి అర్హులందరికీ కార్డులు ఇవ్వాలన్నారు. వనపర్తిలో డ్రైనేజీ సమస్యతో వస్తున్నాయని, అండర్ డ్రైనేజీ సిస్టం ఏర్పాటు చేయాలన్నారు. చాలా ఏళ్లుగా ఇది హామీగానే మిగిలిందన్నారు. రోడ్ల విస్తరణలో తీవ్ర జాప్యం జరుగుతోందని వెంటనే పూర్తి చేయాలన్నారు. ఐదేళ్ల క్రితం శ్రీనివాసపూర్, రాజనగరం, మర్రికుంట, నాగవరం, నర్సిం గాయపల్లి గ్రామాలను వనపర్తి మున్సిపాలిటీలో విలీనం చేశారని ఇప్పటివరకు కనీస వసతులు



కల్పించడంతో విఫలమయ్యారన్నారు. రోడ్లు, డ్రైన్లు, తాగునీరు, విద్యుత్ వంటి కనీస వసతులు వెంటనే కల్పించాలన్నారు. పట్టణంలో పార్కుల స్థలాలు అన్యాక్రాంతమయ్యాయని విచారణ జరిపి మున్సిపాలిటీ స్వాధీనం చేసుకొని, ప్రజలకు ఉపయోగపడే రీతిలో పార్కులను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలులో జాప్యం జరుగుతోందన్నారు. పట్టణ సమస్యలను పరిష్కరించకుంటే సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి కళావతమ్మ, మహిళా సమాఖ్య పట్టణ అధ్యక్షులు జయమ్మ, శిరీష, ఎర్ర కుర్మయ్య, లక్ష్మీనారాయణ, చిన్న కురుమన్న, ఎత్తం మహేష్, ఎత్తం విష్ణు, చంద్రశేఖర్, చిన్న వెంకటేష్, శాంతన్న తదితరులు పాల్గొన్నారు.

# మెడికో విద్యార్థినిపై అత్యాచారం చేసిన నిందితుడిని శిక్షించాలి

## స్వేరోస్ ఇంటర్నేషనల్, ఏబీఎస్ఎఫ్ ల ఆధ్వర్యంలో నిరసన



హన్మకొండ, ఆగస్టు 16 (తీన్మార్ న్యూస్): కలకత్తా లోని మెడికల్ పీజీ విద్యార్థిని పై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితున్ని కఠినంగా శిక్షించి ఉరి తీయాలని హనుమకొండ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు స్వే రోస్ ఇంటర్నేషనల్, ఏబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. అనంతరం శనిగరపు రాజేంద్రప్రసాద్ స్వేరో మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కోసం వైద్య వృత్తి ఎంచుకొని పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో వైద్య వృత్తిని ఎంచుకొని వైద్య సేవలు అందిస్తున్న ఒక పీజీ విద్యార్థిని పై అత్యాచారం చేసి హత్య చేసిన సంజయ్ కుమార్ అనే దుర్మార్గున్ని కఠినంగా శిక్షించి ఉరి తీయాలన్నారు.ఆ విద్యార్థిని అత్యాచారానికి గురవడం చాలా బాధాకరమని అన్నారు. అలాగే బోట్ల నరేష్, ఒంటేరు చక్రి స్వేరో లు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలకు రక్షణ లేకుండా పోతుందన్నారు. ఒక మహిళ ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి రాష్ట్రంలో మెడికో డ్యూటీ డాక్టర్ విద్యార్థినిపై అత్యాచారం, హత్య జరగడం మహిళా లోకానికి సిగ్గుచేటు అన్నారు. ఇట్టి సమస్యపై స్పందించి నిందితుడితో పాటు ఇంకా ఎవరు ఉన్న కఠినంగా శిక్షించి మహిళల లోకానికి న్యాయం చేయవలసిందిగా డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కలకోటి సునీల్ స్వేరో, మహేందర్, వినయ్, రాజేష్, పృథ్వి, రాజు, శేఖర్, ప్రశాంత్, రఘు, వెంకటేష్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ పై అత్యాచారం చేసిన నిందితులను శిక్షించాలి

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది నిరసన ర్యాలీ




నేరేడుచర్ల, ఆగస్టు 16 (తీన్మార్ న్యూస్): విధులలో ఉన్న జూనియర్ వైద్యురాలి పై సామూహిక అత్యాచారం చేసి హతమార్చిన నరరూప రాక్షసులను తక్షణమే అరెస్టు చేసి ఉరితీయాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ నాగిని, శృతి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకురాలు చల్లా శ్రీలత రెడ్డి అన్నారు. జూనియర్ డాక్టర్ పై జరిగిన సంఘటనకు నేరేడుచర్ల పట్టణంలో శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కోల్ కత్తా లోగల ఆర్ జి కార్ ప్రభుత్వ వైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ వైద్యురాలు పై సామూహిక అత్యాచారం చేసి హతమార్చడం మానవ జాతికే కలంకమని ఇటువంటి వారిని కఠినంగా శిక్షించాలని ఇటువంటివి పునరావృత్తం కాకుండా డాక్టర్లకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీరవల్లి శ్రీలత, సునీత శిరీష రాంబాయి నాగేంద్ర విజయ సుశీల తదితరులు పాల్గొన్నారు

# పంటల బీమా.. ఆశలు ఆవిరేనా.?

మల్హర్ రావు:
రైతులకు అండగా నిలిచేందుకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేయనున్నట్లుగా ప్రభుత్వం ప్రకటించింది. బీమా ప్రీమియం మొత్తాన్ని చెల్లించనున్నట్లు భరోసా కల్పించింది. కానీ వానాకాలం సీజన్ సాగు తుదిదశకు చేరుకున్నప్పటికీ బీమా అమలు తీరుతెన్నులపై మార్గదర్శకాలు విడుదల చేయలేదు. గత కొన్నేళ్లుగా పంటలు చేతికందే సమయంలో కురుస్తున్న అకాల వర్షాలు, వడగళ్లతో రైతన్నలు ఆర్థికంగా కుదేలవుతున్నారు.

తుది దశకు నమోదు..

వ్యవసాయ విస్తరణాధికారులు చేపట్టిన పంటల నమోదు ప్రక్రియ తుది దశకు చేరుకుంటోంది. నిబంధనల ప్రకారం పంట విత్తన దశ సమయంలోనే బీమా అమలుకు ప్రీమియం చెల్లించాలి. వాణిజ్య పంటల బీమా ప్రీమియం చెల్లించే గడువు ఇప్పటికే ముగియగా.. ఆహార పంటల ప్రీమియం చెల్లింపు గడువు కొద్దిరోజుల్లో ముగియ నుంది. గతంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 95 శాతం ప్రీమియం, రైతులు ఐదు శాతం చెల్లించేవారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఫసల్ బీమా పథకం కంపెనీలకు ప్రయోజనకరంగా ఉంటోందనే ఉద్దేశంతో 2018 నుంచి బీమాను పూర్తిగా ఎత్తివేసింది. దీంతో గత కొన్నేళ్లుగా పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం అందకుండా పోతోంది. 2023లో మాత్రం వడగళ్ల వానలకు పంటలు నష్టపోయిన రైతులకు కొంత మేర పరిహా రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఇన్పుట్ సబ్సిడీ కింద సాయం చేసింది.

రైతుల అసంతృప్తి..

వివిధ పథకాలకు రూ. వందల కోట్లు ఖర్చు పెడుతున్న ప్రభుత్వం పంటల బీమా అమలుపై నిర్లక్ష్యంగా వ్యవహారిం చడంపై రైతుసంఘాల



నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.మండలంలో ముఖ్యంగా మానేరు బ్యాక్ వాటర్ తో మల్లారం,తాడిచెర్ల, కొండంపేట, ఇప్పలపల్లి, కుంభంపల్లి, పివినగర్, రావులపల్లి, వళ్లెంకుంట తదితర గ్రామాల్లో పంట బీమా పథకాలు లేకపోవడంతో రైతులకు ఆర్థిక ఇబ్బందులు తప్పడం లేదు.

# మహిళలకు కేటీఆర్ క్షమాపణలు చెప్పాలి

## కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

## అక్కచెల్లెళ్లతో కేటీఆర్ కు చీపురు దెబ్బలు తప్పవని హెచ్చరిక

## కొత్తకోట పట్టణం కాంగ్రెస్ పార్టీ నాయకులు



దేవరకద్ర, ఆగస్టు 16 (తీన్మార్ న్యూస్): తెలంగాణ మహిళల పట్ల అవమానకరంగా మాట్లాడి వారి ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసిన కేటీఆర్ వైఖరిని నిరసిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు కొత్తకోట పట్టణంలో శుక్రవారం పట్టణ అధ్యక్షులు మేస్త్రి శ్రీనివాసులు ఆధ్వర్యంలో కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. నిరసన కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి నిరసనలో పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడాన్ని జీర్ణించుకోలేక బీఆర్ఎస్ నాయకుడు మాజీ మంత్రి కేటీఆర్ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పట్ల అనుచితంగా మాట్లాడి కించపరుస్తూ బస్సులలో బ్రేక్ డాన్సులు,రికార్డింగ్ డ్యాన్సులు చెయ్యండి అంటూ అత్యంత అవహేళనంగా మాట్లాడడం పట్ల తీవ్రంగా ఖండిస్తూ తెలంగాణలో ఉండే మహిళలకు తెలంగాణలో ఉండే మహిళలకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. మహిళల పట్ల ఇదేనా నీ సంస్కారం, మీ తల్లిదండ్రులు మీకు మహిళల పట్ల నేర్పిన గౌరం ఇదేనా కేటీఆర్ ఇలాగే మరోసారి మహిళలను కించపరిచేలా మాట్లాడితే అక్కచెల్లెళ్లతో కేటీఆర్ కు చీపురు దెబ్బలు తప్పవని హెచ్చరిస్తున్నామని ఆరోపణలు చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట పట్టణ కార్యదర్శి రవీందర్ రెడ్డి, సలీం ఖాన్,జేసీబీ రాములు,రాష్ట్ర ఫిషరీస్ కార్యదర్శి సంద వెంకటేష్, రాజు, కదిరే సాయిలు, గఫార్, ముంత సాయిలు యాదవ్, వనపర్తి కృష్ణారెడ్డి, రాములు యాదవ్, వలుగోమని శ్యాం, మద్యం మోని అంజన్న యాదవ్,బాలరాజ్,ఎండీ. ఇజాజ్డి,ద. శ్రీకాంత్, మహేశ్వర్ రెడ్డి, దిలీప్ రెడ్డి, అబ్బు, బాలరాజు, ఖలీల్,మహేష్, రాములు, నగరాములు కొత్తకోట సోషల్ మీడియా కార్తీక్ గౌడ్, దేవరకద్ర జిఎంఆర్ సోషల్ మీడియా నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సేఫ్టీ మోకులు గీతా కార్మికులకు అందరికీ పంపిణీ చేయాలి

## – కేజీ టీఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు పులి నర్సయ్య గౌడ్

## –కాటాపూర్, గంగారం పుర వీధుల గుండా భారి బైక్ ర్యాలీ..




తాడ్వాయి : గీత కార్మికులు తాడిచెట్టు ఎక్కేటప్పుడు ప్రమాదవశాత్తు కింద పడిపోకుండా రక్షణగా ఉ ండటానికి ఇచ్చే సేఫ్టీ మోకు లు, తాడిచెట్టు ఎక్కే గీతా కార్మికులకు అందరికీ అందించాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు పులి నరసయ్య గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కాటాపూర్ గంగారం గ్రామాలలో వీధుల వెంట బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

వయసుతో సంబంధం లేకుండా వృత్తి చేసుకునే ప్రతి గీత కార్మికులకు సేఫ్టీ మోకు లు అందించాలని తెలిపారు. అలాగే గీత కార్మికులకు ఇచ్చే వృద్ధాప్య పింఛను కూడా రూ.2000 నుండి రూ.4000 వరకు పెంచాలని డిమాండ్ చేశారు. గీత కార్మికులకు ఐదు ఎకరాల స్థలం కొనిచ్చి అందులో తాటి, ఈత మొక్కలు నాటేలా ఏర్పాటు చేయాలన్నారు. గీత కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ప్రత్యేక గుర్తింపు కల్పించాలన్నారు. బైకులు అందించాలన్నారు. ఎన్నికల సమయంలో గీతా కార్మికులకు ఇచ్చిన హామీలు అన్నిటిని వెంటనే అమలు చేయాలని తెలిపారు. ఈత కార్మికులకు ఉపాధి అవకాశాలను కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కళ్ళు గీతా కార్మిక సంఘం సీనియర్ నాయకులు బెల్లంకొండ రోశయ్య, మాజీ సర్పంచ్ పులి పెద్ద నరసయ్య గౌడ్, ములుగు జిల్లా ఉపాధ్యక్షులు తమ్మల సమ్మయ్య గౌడ్, గీత కార్మికులు గండు సదయ్య, రంగు లాలయ్య, బెల్లంకొండ నరేష్, రంగు సత్యనారాయణ, పాలకుర్తి బాబు, పులి రాజు, పులి రవి, ఉప సర్పంచ్ పాలకుర్తి మధు గౌడ్, గడ్డం శ్రీధర్ గౌడ్, పానుగంటి గణేష్, పాలకుర్తి రవి, గడ్డం మొగిలి, గండు మల్లయ్య, వడ్లకొండ వెంకన్న, రాజు, లింగాల వెంకన్న, నర్సయ్య, శంకర్, గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారం చేసిన కోదండరాంకు సన్మానం

## పాల్గొన్న మండల అధ్యక్షుడు కుప్పిరెడ్డి సాయికుమార్ రెడ్డి



వనపర్తి నియోజకవర్గం, ఆగస్టు 16 (తీన్మార్ న్యూస్): ఎటుకేళ్లకు ఉ ద్యమకారుడు అయిన కోదండరాంకి చట్టసభలో తన గొంతును విప్పడానికి అవకాశం వచ్చింది.శుక్రవారం గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ఉదయం 10 గంటలకు ప్రమాణ స్వీకారం చేసిన కోదండరాంని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేసి శాలువాతో సత్కరించిన పెద్దమందడి తెలంగాణ జన సమితి మండల అధ్యక్షుడు కుప్పిరెడ్డి సాయికుమార్ రెడ్డి అతనితోపాటు స్టేట్ జిల్లా టీచర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జానకి రామ్ రెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు శ్యాంప్రసాద్ రెడ్డి అలాగే తదితరులు పాల్గొన్నారు.

# మల్హార్ లో భారీ వర్షం..

## – పొంగిన వాగులు, వంకలు

## – నీట మునిగిన పత్తి, ఇళ్లలోకి చేరిన నీరు



మల్హర్ రావు: శుక్రవారం సాయంత్రం కురిసిన బారి వర్షానికి మండలంలో వాగులు,వంకలు పొంగిపొర్లాయి,ఎడ్లపల్లి గ్రామపరిదిలోని అటవీప్రాంతంలో ఉన్న చిన్నతరహా బొగ్గులవాగు ప్రాజెక్టు, తాడిచెర్ల గ్రామపరిదిలోని చిన్నతరహా కాపురం చెరువు మత్తళ్ళు దుకాయి.మానేరు,తిగలవాగులు ఉధృతంగా ప్రవహించాయి.ఎడ్లపల్లి గ్రామంలో పలు ఇళ్ళలో వర్షపు నీరు రావడంతో ప్రజలు ఇబ్బందులకు గురైయ్యారు.లోతట్టు ప్రాంతాల్లో పత్తి పంటలు నీట మునిగాయి.మానేరు ఉగ్రరూపం దాల్చడంతో పరివాహక ప్రాంతాల్లో ఉన్న పొలాల రైతులకు బ్యాక్ వాటర్ భయం పట్టుకుంది.కొన్ని రోజులుగా ఇలాంటి పెద్ద వర్షం లేకపోవడంతో పంటలకు జీవం పోసినట్లుగా అయిందని రైతులు ఒకవైపు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ముంపు ప్రాంతాల్లో ఉన్న రైతులు మాత్రం తమ పంటలు ఏటా చేతికొచ్చే సమయంలో మానేరు వరద ఉధృతికి ఆరుగాలం కష్టం అందకుండా నీటిపాలు అవుతుందని ఆందోళన చెందుతున్నారు.

# మూతపడిన పురాతన ఆలయం

కరీంనగర్: సామాన్యంగా మనం ఏదైనా ఆలయానికి వెళ్తే ఆధ్యాత్మిక వాతావరణం ఆహ్లాదకరమైన ప్రదేశంలో భక్తితో ప్రశాంతతతో ఉంటారు. కొంతమంది మానసిక ప్రశాంతత కోసం ఆలయానికి వెళ్తారు. ఎందుకంటే...? ఆలయంలో అడుగు పెట్టగానే ఒక రకమైన పాజిటివ్ ఎనర్జీతో ప్రశాంతంగా అనిపిస్తుం ది. ఆలయంలో నిర్వహించే పూజలు భజనలతో మైండ్ రిలాక్స్ అవుతుందని నమ్మకం. కానీ ఈ ఆలయంలో మాత్రం అడుగుపెట్ట గానే తల నుంచి మొదలుకొని అరికాలు వరకు వణుకు పుడు తుంది. సుమారు వందల ఏళ్ల చరిత్ర కలిగిన ఈ ఆలయం ప్రస్తుతం మూతపడింది అసలు ఈ ఆలయంలో ఏం జరుగు తుంది...? ఈ ఆలయంలో పూజలు ఎందుకు నిర్వహిం చడం లేదు...? కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం ఆర్నకొండ గ్రామంలో పురాతనమైన వందల ఏళ్ల చరిత్ర కలిగిన వేణుగోపాల స్వామి ఆలయం నెలకొంది. సుమారు 1600 శతాబ్దంలో నిర్మించిన ఈ ఆలయానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. ఈ ఆలయంలో ఎంతో వైభవంగా వేణుగోపాల స్వామి వారికి నిత్యం పూజలు నిర్వహించేవారు. ఈ ఆలయంలోని స్వామివారిని దర్శించుకునేందుకు ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు వచ్చేవారని గ్రామస్తులు అంటున్నారు. ఈ ఆలయంలో గర్భగుడిలో వేణుగోపాలస్వామి దర్శనమిస్తారు. ఆలయ ప్రాంగణంలో నవ గ్రహాలు, అమ్మవారు కూడా ఉంటారు. అయితే ఈ ఆలయంలో వేణుగోపాల స్వామిని దర్శించి పూజలు ఆచరించిన వారికి సకల కోరికలు తీరేవని గ్రామస్తులు చెబుతు న్నారు. ఈ వేణుగోపాల స్వామి ఆలయంలో పురాతన కాలం నుంచి పూర్వకాలంలో హను మంతు అనే అర్చకులు గా ఉండేవారు. ఆలయంలోని వేణ ుగోపాల స్వామికి నియమనిష్టలతో ఎంతో ఘనంగా వైభవంగా పూజలు నిర్వహించే వారిని అయితే కొద్ది సంవత్సరాల క్రితం ఆలయ ప్రాంగణంలో కాళీమాత విగ్రహాన్ని కూడా ప్రతిష్టించి పూజలు నిర్వ హించే వారిని తెలిపారు. ఆలయ ప్రాంగణంలో వేణుగోపాల స్వామి తోపాటు కాళీమాతకు కూడా క్షుద్ర పూజలు నిర్వహించి నాటు వైద్యం చేసేవారని గ్రామ స్తులు అంటున్నారు. నాటు వైద్యం చేస్తున్న విషయం కొన్ని ప్రాంతా లకు పాకడంతో ఎక్కడ నుంచో వచ్చి ఇక్కడ నాటువైద్యం చేయిం చుకునే వారు. సంతానం లేని వారికి సంతానం ప్రాప్తి కలుగుతుందని గ్రామస్తులు అన్నారు.

# అప్పటి వరకు మౌనమేనా..?

హైదరాబాద్: గులాబీ బాస్ కేసీఆర్ గత కొన్ని నెలలుగా సైలెంట్‌గా ఉండడం రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. పార్లమెంట్ ఎన్నికల ప్రచారం మినహాయిస్తే ఎలాంటి కార్యక్రమాలలో ఆయన పాల్గొనలేదు. కేసీఆర్.. మరికొన్ని రోజుల పాటు సైలెంట్‌గానే ఉండే అవకాశం కనిపిస్తోంది. కుమార్తె కల్వకుంట్ల కవితకు బెయిల్ వస్తే తప్ప కేసీఆర్ పొలిటికల్ స్క్రీన్‌పై మళ్లీ యాక్టివ్ కనిపించే ఛాన్స్ లేదని తెలుస్తోంది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాట్లాడినా వార్తే?. మౌనంగా ఉన్నా వార్తే. ఉద్యమ సమయం నుంచి ఇప్పటి వరకు అదే పంథాను కొనసాగిస్తున్నారు కేసీఆర్. తెలంగాణ ఉద్యమం సాగిన 12 ఏళ్ల పాటు కేసీఆర్ సైలెంట్‌గా ఉంటే వ్యూహాత్మక మౌనం అంటూ పెద్ద ఎత్తున వార్తలు వచ్చేవి. తెలంగాణలో రెండు విడతలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు కూడా అవసరమనుకుంటే తప్ప మీడియా ముందుకు వచ్చేందుకు కేసీఆర్ పెద్దగా ఆసక్తి చూపలేదు. అందుకే కేసీఆర్ మీడియా సమావేశాలను ఏర్పాటు చేసినా? బహిరంగ సభలో పాల్గొన్నా?.. ఏదో ప్రత్యేకత ఉంటుందని అందరూ భావిస్తారు. తన అనర్గళమైన ప్రసంగాలతో తెలంగాణ ప్రజలకు ఎంతో చేరువయ్యారు కేసీఆర్. ఇప్పుడు ప్రతిపక్ష పార్టీ నేత హోదాలో గులాబీ పార్టీ అధినేత కేసీఆర్ కొన్ని నెలలుగా సైలెంట్‌గా ఉంటున్నారు. రాష్ట్రంలో గులాబీ పార్టీ ప్రతిపక్ష పార్టీగా మారిన తరువాత పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు కేసీఆర్. అప్పటికే కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవితను లిక్కర్ స్కామ్‌లో అరెస్టు చేశాయి దర్యాప్తు సంస్థలు. కవిత అరెస్టు.. రాజకీయ కుట్రలో భాగంగా జరిగిందని గులాబీ పార్టీ విమర్శలు చేస్తున్నా?. ఎన్నికల ప్రచారంలో మాత్రం ఎక్కడా ప్రస్తావించలేదు కేసీఆర్. పార్టీ అంతర్గత సమావేశాల్లో మాత్రం అధినేత కేసీఆర్ తన ఆవేదనను వ్యక్తం చేశారు. కుమార్తె అరెస్ట్ అయితే ఏ తండ్రికి అయినా బాధ ఉండదా అంటూ వ్యాఖ్యానించారు. ఈ విషయంలో అగ్నిపర్వతంలా రగిలి పోతున్నా సైలెంట్‌గా ఉండక తప్పడం లేదన్నారు కేసీఆర్. ఈ వ్యాఖ్యలను గమనిస్తే కేసీఆర్ ఏ స్థాయిలో ఒత్తిడిలో ఉన్నారన్నది అంచనా వేయవచ్చు. ఈ కారణంగానే పార్టీ నేతలను, కార్యకర్తలను కలుసుకునేందుకు కేసీఆర్ పెద్దగా ఆసక్తి చూపడం లేదన్న చర్చ పార్టీలో జరుగుతుంది. పార్టీ కార్యక్రమాల నిర్వహణపైన గులాబి నేతలు కసరత్తు చేసి కార్యాచరణను సిద్ధం చేసినా కేసీఆర్ ఆసక్తి చూపడం లేదు. ఈ సమయంలో ఎలాంటి నిర్ణయం తీసుకున్నా తప్పుడు సంకేతాలు వెళ్తాయన్న అభిప్రాయంతో కేసీఆర్- పార్టీ కార్యక్రమాలను కూడా పెద్దగా పట్టించుకోవడంలేదని తెలుస్తోంది. కుమార్తె కవితకు బెయిల్ వచ్చిన తర్వాతే పార్టీ కార్యక్రమాల్లో కేసీఆర్ పాల్గొనే అవకాశం ఉన్నట్లు సమాచారం. బెయిల్ తర్వాతే పార్టీ నేతలకు పూర్తిస్థాయిలో కేసీఆర్ అందుబాటులో ఉండే అవకాశం కనిపిస్తుంది. ఈ కారణంగానే అసెంబ్లీ సమావేశాల్లో హాజరయ్యేందుకు కేసిఆర్ పెద్దగా ఆసక్తి చూపడంలేదని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతుంది.

లిక్కర్ స్కామ్‌లో అరెస్ట్ అయిన ఆప్ నేత, ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియాకు బెయిల్ వచ్చింది. దీంతో కల్వకుంట్ల కవితకు కూడా త్వరలో బెయిల్ మంజూరు అవుతుందన్న ధీమాతో గులాబీ పార్టీ ఉంది. అయితే సుప్రీంకోర్టు ఎమ్మెల్సీ కవితకు మధ్యంతర బెయిల్ ఇవ్వడానికి నిరాకరించింది. తదుపరి విచారణ ఆగస్టు 20కి వాయిదా వేసింది. దీంతో కవితకు బెయిల్ వచ్చే వరకు కేసీఆర్ మౌనంగానే ఉండే అవకాశం కనిపిస్తోంది.

# సిరిసిల్లలో అరుదైన ఖనిజాలు...

కరీంనగర్: సిరిసిల్ల.. ఈ పేరు చెప్తే చేనేత వస్త్రాలను గుర్తుకు వస్తాయి. సాగునీటి వనరులు మదిలో మెదులుతాయి..ఇసుక రీచ్ లు కళ్ళ ముందు కదలాడుతాయి. అలాంటి ఈ ప్రాంతంలో ఇప్పుడు సరికొత్త విషయం వెలుగు చూసింది. శాస్త్రవేత్తల పరిశోధనలు ఈ ప్రాంతంలో అరుదైన ఖనిజాలు వెలుగు చూసాయి. దీంతో రాష్ట్ర గనుల శాఖ మరింత లోతుగా పరిశోధన చేసేందుకు అడుగులు వేస్తోంది. కొత్తపల్లి ? మనోహరాబాద్ రైలు మార్గం నిర్మిస్తుండగా.. జరుపుతున్న తవ్వకాలలో ఈ ఖనిజ సంపద వెలుగులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో జియెా లాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సర్వే నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతి కోరిందని తెలుస్తోంది. కొత్తపల్లి ? మనోహరాబాద్ రైల్వే లైన్ లో భాగంగా మనోహరాబాద్ నుంచి సిద్దిపేట వరకు రైల్వే లైన్ పూర్తయింది.

ఈ రైల్వే లైన్ నిర్మిస్తున్న క్రమంలో సిద్దిపేట నుంచి సిరిసిల్ల వరకు పలు మట్టి నమూనాలను అధికారులు సేకరించి.. తదుపరి పరీక్ష నిమిత్తం పంపించారు. ఈ నమూనాలలో అత్యంత విలువైన ఖనిజా సంపద ఉన్నట్టు అధికారులు గుర్తించారు. దీంతో మరింత లోతుగా పరిశోధన మొదలుపెట్టారు. ఎందుకు సంబంధించిన వివరాలను రాష్ట్ర గనుల శాఖ కేంద్రానికి నివేదికలు పంపించింది. 562.47 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఈ ఖనిజ సంపద సిరిసిల్ల జిల్లాలో విస్తరించి ఉన్నట్టు తెలుస్తోంది. అయితే ఇందులో కొంత సిద్ధిపేట జిల్లాలో ఉన్నట్టు తెలుస్తోంది. ఈ ఖనిజ సంపదలో 15 రకాల లాంతనైడ్స్ ఉన్నాయి. స్కాండియం, వేట్రియం వంటి ఖనిజాలు ఉన్నాయి. వేట్రియం బహిరంగ మార్కెట్లో కిలో 32వేలకు పైగా పలుకుతోంది. సిద్దిపేట జిల్లాలోని విటలాపురం, సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలంలోని పెద్ద లింగాపూర్, బస్వాపూర్, లక్ష్మీపూర్ గుట్టల్లో అధికారులు పరిశోధనలు చేస్తున్నారు. వీటి ద్వారా అరుదైన ఖనిజ సంపద బయటపడే అవకాశం ఉందని తెలుస్తోంది. ఒకవేళ భారీ స్థాయిలో ఖనిజాలు ఉంటే..ఇక్కడ మైనింగ్ కార్యకలాపాలు కొనసాగించే అవకాశం ఉందని తెలుస్తోంది. స్కాండియం, వేట్రియం వంటి ఖనిజాలను అంతరిక్ష పరిశోధనలో ఉపయోగిస్తారు. ఇక్కడ లభ్యమైన ముడి ఖనిజాలను శుద్ధి చేసి.. రాకెట్లు, ఉపగ్రహాల తయారీలో ఉపయోగిస్తారు. వీటికి వెస్ట్రన్ కంట్రీస్ మార్కెట్లో విపరీతమైన డిమాండ్ ఉంటుంది. స్కాండియాన్ని వజ్రాల శుద్ధి, వివిధ రకాలైన ఆమ్లాల తయారీలో ఉపయోగిస్తారు. న్యూక్లియర్ రియాక్టర్ల ఇంధనం లోనూ స్కాండియంను ఉపయోగిస్తారు. ఒకవేళ ఇక్కడ భారీ స్థాయిలో గనుక ఖనిజాలు ఉంటే.. కేంద్రం కచ్చితంగా వెలికితీస్తుందని ప్రచారం జరుగుతోంది. అపరమైన ఖనిజ సంపద ఉందని వార్తలు వస్తున్న నేపథ్యంలో.. స్థానికులు కూడా తెగ చర్చించుకుంటున్నారు. పరిశోధకులకు ఈ ప్రాంతంలో ఉన్న గుట్టలను, భూములను చూపిస్తున్నారు. ఈ వార్తల నేపథ్యంలో ఈ ప్రాంతంలో భూముల ధరలకు రెక్కలు వచ్చే అవకాశం లేకపోలేదని ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం ఈ ప్రాంతంలో ఎకరం ధర 40 నుంచి 50 లక్షల వరకు పలుకుతోంది.

# ఎర్రబెల్లి పార్టీ మార్పు.. ఊహాగానాలు

వరంగల్: మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత ఎర్రబెల్లి దయాకర్ రావు పార్టీ మార్పు ఎపిసోడ్ మళ్లీ తెరపైకి వచ్చింది. దయాకర్ రావు కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్నట్లు పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. అయితే ఒక్కసారిగా దయాకర్ రావు పార్టీ మారకపోవడంతో పాటు, బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలకు, నియోజకవర్గానికి దూరంగా ఉంటూ వచ్చారు. దయాకర్ రావు మనస్సు మార్చుకున్నారా... లేదా బీఅర్ఎస్ లోనే కొనసాగాలనుకున్నారో తెలియదు కానీ మళ్ళీ యాక్టివ్ అయ్యారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మాస్ లీడర్ గా, బీ ఆర్ ఎస్ లో కీలక నేతగా కొనసాగుతున్న నేత ఎర్రబెల్లి దయాకర్ రావు మళ్ళీ యాక్టివ్ అయ్యారు. కాంగ్రెస్ లోకి వెళ్తున్నట్లు పెద్ద ఎత్తున ప్రచారం జరగడంతో బీ అర్ ఎస్ కు కొద్దిరోజులుగా దూరంగా ఉంటూ వచ్చారు. బీ అర్ ఎస్ సైతం దయాకర్ రావును పెద్దగా సీరియస్ గా తీసుకోలేదు. అయితే కొద్ది రోజులుగా దయాకర్ రావు పార్టీ కార్యక్రమాలతో పాటు నియోజకవర్గానికి వచ్చి వెళ్తున్నారు.కాంగ్రెస్ లో చేరికలపై ఎర్రబెల్లి దయాకర్ రావు అనుచరులతో కీలక సమావేశం నిర్వహించారు. రెండు రోజుల క్రితం పాలకుర్తి నియోజకవర్గానికి వచ్చిన ఎర్రబెల్లి వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నియోజకవర్గ పర్యటనలో భాగంగా తొర్రూరులో ఎర్రబెల్లి ముఖ్య నేతలు, అనుచరులతో సమావేశం అయ్యారు. ఈ సమావేశానికి మీడియాకు అనుమతి లేదని చెప్పారట. అంతే కాకుండా సమావేశంలో ఉన్నవారు ఫోటోలు, వీడియో లు తీయవద్దని హెచ్చరించారట. సమావేశాల్లో దయాకర్ రావు తాను పార్టీ మారుతున్నట్లు ప్రచారం అవాస్తవమని, కాంగ్రెస్ పెద్దలు తనను సంప్రదించి ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రిపదవి ఇస్తామనారని అనుచరులతో ఎర్రబెల్లి చెప్పినట్లు సమాచారం. తాను కాంగ్రెస్ లో చేరనని, ప్రభుత్వంపై వ్యతిరేకత మొదలైందని ప్రజలు బీఆర్ఎస్‌ను కావాలని కోరుకుంటున్నారని దయాకర్ రావు చెప్పారని తెలిసింది. తాను అమెరికాకు వెళ్దామనుకున్నది వాస్తవమే. అదే సమయంలో రేవంత్ రెడ్డి అమెరికా టూర్ ఖరారు కావడంతో రద్దు చేసుకున్నానని ఎర్రబెల్లి అనుచరులతో తెలిపారట. ఈనెల చివరి వారంలో వెళ్లనున్నట్లు చెప్పినట్లు సమాచారం. పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు కోసం సొంతంగా డబ్బులు ఖర్చు చేశానని కూడా అనుచరులతో అన్నారట. అయితే పార్టీ మార్పుపై దయాకర్ రావు క్లారిటీ ఇవ్వడంతో అనుచరులు, కార్యకర్తలు అందం వ్యక్తం చేశారట. దయాకర్ రావు కాంగ్రెస్ పార్టీలోకి రావడానికి పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డితో పాటు నియోజకవర్గ ఇన్ ఛార్జి ఝాన్సీ రెడ్డి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. దయాకర్ రావును పార్టీలోకి తీసుకోవద్దంటూ కొద్దిరోజుల క్రితం ఢిల్లీ పెద్దలను కూడా కలిసి తమ గోడును వెళ్ళబోసుకున్నట్టు సమాచారం. ఉమ్మడి వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్‌కు దెబ్బతీయాలంటే దయాకర్ రావును కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకోవడం తప్పదు. ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డికి ప్రధాన అనుచరులుగా ఉన్న నేతలు దయాకర్ రావు రాక కోసం పావులు కలుపుతున్నారట. సీఎం రేవంత్ రెడ్డి యశస్విని రెడ్డి ఝాన్సీ రెడ్డిలకు



ఒక క్లారిటీ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతుంది. దయాకర్ రావు పార్టీలోకి వచ్చిన పాలకుర్తి నియోజకవర్గంతో దయాకర్ రావుకు సంబంధం ఉండదని మీ నియోజకవర్గంలో అడుగుపెట్టదని చెప్పినట్లు ప్రచారం జరుగుతుంది. కొద్ది రోజులుగా దయాకర్ రావు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ప్రచారం జరగడం.. అంతేకాకుండా పాటు పార్టీలో చేరి అమెరికా టూర్ వెళ్తారనే ప్రచారం జరిగింది. అయితే కాంగ్రెస్ పార్టీలో చేరికపై అమెరికా టూర్ పై ఎర్రబెల్లి దయాకర్ రావు అనుచరులు ముఖ్య కార్యకర్తలకు క్లారిటీ ఇచ్చినా.. కొంత సందిగ్ధంలో ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. దయాకర్ రావు పార్టీ మారడం ఖాయమని, సమయం సందర్భం కోసం చూస్తున్నారని.. ఆలోపు జరిగే నష్టాన్ని పూడ్చుకోవడం కోసం పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు నియోజకవర్గంలో తిరుగుతూ అనుచరులకు, కార్యకర్తలకు పార్టీ మారనని చెప్తున్నారని అంటున్నారు. ఓవైపు కాంగ్రెస్ లోకి దయాకర్ రావు రావడం ఖాయమని.. అయితే పాలకుర్తితో సంబంధం లేకుండా కండిషన్ తో పార్టీలోకి తీసుకొనున్నట్లు పాలకుర్తి నియోజకవర్గం లో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఓవైపు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ప్రచారం.. మరోవైపు చేరడం లేదని దయాకర్ రావు చెప్పడంపై ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయాల్లో దయాకర్ రావు పార్టీ మారడం పై ఊహాగానాలు కొనసాగుతున్నాయి.

# హైదరాబాద్‌లో అక్రమ నిర్మాణాలపై హైడ్రా కొరడా

హైదరాబాద్: నగరంలో అక్రమ నిర్మాణాలపై హైడ్రా(హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్) కొరడా ఝులిపిస్తోంది. బాచుపల్లి ఎర్రకుంట పరిధిలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలు చేపట్టారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశాల మేరకు చర్యలు ప్రారంభించారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న భవనాలను నేలమట్టం చేస్తున్నారు. ఉదయం నుంచి కూల్చివేతలు కొనసాగుతున్నాయి. కాగా, నగరంలో ఆక్రమణలకు సంబంధించి ప్రజల నుంచి పెద్ద సంఖ్యలో హైడ్రాకు ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ క్రమంలో నగర శివారులో చెరువులు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన కబ్జాదారులపై హైడ్రా అధికారులు దృష్టి సారించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారం, దేవందర్‌నగర్‌లలో హైడ్రా ఆధ్వర్యంలో గతవారం అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన సంగతి తెలిసిందే. 329, 342 సర్వే నెంబర్లలోని ప్రభుత్వ భూముల్లో వెలిసిన



సుమారు 51 అక్రమ నిర్మాణాలను తొలగించారు. ప్రభుత్వ స్థలాల్లో నిర్మాణాలు చేపడితే, చెరువు కబ్జాలకు పాల్పడితే ఊరుకోమని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వార్నింగ్ ఇచ్చారు.

# హైదరాబాద్‌లో అర్ధరాత్రి వరకు హోటళ్లు తెరిస్తే జైలు శిక్షలే!

హైదరాబాద్ : హైదరాబాద్ ప్రజలకు అలర్ట్. హైదరాబాద్‌లో అర్ధరాత్రి వరకు హోటళ్లు తెరిస్తే.. జైలు శిక్షలు వేస్తున్నారు. తాజాగా హైదరాబాద్‌లో అర్ధరాత్రి వరకు హోటళ్లు తెరిచి ఉంచిన ఇద్దరికీ జైలు శిక్ష వేసింది కోర్టు. ఈ సంఘటన మెహిదీపట్నం ఎల్ఐసీకాలనీలో చోటుచేసుకుంది. ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మెహిదీపట్నం ఎల్ఐసీకాలనీలోని మండీటౌన్ హోటల్ నిబంధనలకు విరుద్ధంగా అర్ధరాత్రి వరకు హోటల్ తెరిచి ఉంచడంతో క్యాషియర్ మహ్మద్ ఇర్ఫాన్(19)పై పోలీసులు కేసు పెట్టారు.

అనంతరం 4వ ప్రత్యేక జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరు పరిచారు పోలీసులు. దీంతో ఇర్ఫాన్‌కు 14 రోజుల జైలు శిక్ష విధించారు న్యాయమూర్తి డీసీ ఉమాపతిరావు. ఆసిఫ్ నగర్లోని సయ్యద్ అలీగూడలో ఫ్రెండ్స్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌ను అర్ధరాత్రి తర్వాత కూడా తెరిచి ఉంచడంతో నిర్వాహకుడు మహ్మద్ ముజీబ్ (32) పై కేసు నమోదు



చేసిన పోలీసులు కోర్టులో హాజరు పరిచారు. మహ్మద్ ముజీబు 14 రోజుల జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నగధు పురస్కారం

కమాన్ పూర్: స్వంత గ్రామం పై మమకారంతో, తన తండ్రి దివంగత ప్రభుత్వ పాఠశాల ప్రధానాచార్యులు సౌమిత్రి నారాయణచార్యుల జ్ఞాపకంగా హైద్రాబాద్ చిలుకలగూడ కట్టా మైసమ్మ ప్రధాన పూజారి సౌమిత్రి తిరుమలచార్యులు కల్వచర్ల ప్రభుత్వ పాఠశాలకు బడిగంట, విద్యార్థులకు నోటు బుక్కులు, పెన్నులతోపాటు, 35వేల ఖరీధుగల షూలు, సాక్సులు, పరీక్ష ప్యాడులను అందజేశారు. అంతేగాక విద్యార్థులను ప్రోత్సహిస్తూ యస్.యస్.సి ఫలితాలలో మొదటి మూడు ర్యాంకర్లకు ప్రోత్సాహక బహుమతి, అభినందన పురస్కారంగా ముగ్గురికి కలిపి పదివేల రూపాయలు గత యేడు ప్రకటించారు కాగా మొదటి బహుమతి కారుపాకల అమల-శ్రీనివాస్ దంపతుల కూతురు కీర్తన (8.8జిపిఏ) కు 5,000/-, రెండవ బహుమతి యాదగిరి రమ-కుమారస్వామి కూతురు భావన (8.5జిపిఏ)కు 3000/-, మూడవ బహుమతి కందికట్ల స్వప్న-శ్రీనివాస్ కూతురు అంకితకు 2000/-లను ఈ స్వాతంత్ర్య దినోత్సవం పాఠశాల వేడుకలలో తన తల్లిగారైన సౌమిత్రి సుగుణమ్మ గారిచేత అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ప్రధానచార్యులు శోభన్ రావు, ప్రాథమిక పాఠశాల ప్రధానాచార్యులు చంద్రశేఖర్ రెడ్డి, మాజీ జడ్పీటీసి గంట వెంకట రమణరెడ్డి, పాఠశాల అమ్మ ఆదర్శ కమిటి చైర్మెన్ బొనగాని హారిక, మాజీ యంపీటీసీ కొట్టె సందీప్, మాజీ సర్పంచ్ దేవ రామస్వామి, పురప్రముఖులు కొలిపాక సారయ్య, పంచాయతి కార్యదర్శి శ్రీధర్, పాఠశాల ఉపాధ్యాయిలు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గురుకులాలు... సమస్యలకు ఆవాసాలు

### 8 నెలల్లో 36 మందిమృతి

కరీంనగర్, : తెలంగాణ గురుకుల పాఠశాలలు సమస్యలకు నిలయాలుగా మా?రాయి. 8 నెలల్లో 36 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోవడం, 500లకు పైగా మంది విద్యార్థులు అస్వస్థతకు గురికావడం సంక్షేమ హాస్టళ్ళ అధ్వాన్న పరిస్థితికి అద్దం పడుతుంది. పెద్దాపుర్ గురుకులంలో ఇద్దరు విద్యార్థులు అనుమానాస్పద స్థితిలో మృతి సర్వత్రా ఆందోళనకు గురి చేస్తోంది. సరస్వతి నిలయాలు సమస్యలతో సతమతమవుతున్న సంక్షేమ హాస్టళ్ళపై స్పెషల్ రిపోర్ట్.

చదువులమ్మ ఒడి సర్కార్ బడి...ఆ బడిలో చదివే పేద పిల్లలకు వసతి కల్పించే సంక్షేమ హాస్టళ్ళలో విద్యార్థులు అస్వస్థతకు గురికావడం... అనూహ్యంగా ప్రాణాలు కోల్పోవడం కలకలం సృష్టిస్తుంది. ఇక్కడ అక్కడ అనే తేడాలేదు.. 8 మాసాల్లో తెలంగాణ వ్యాప్తంగా 36 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. అందులో ఇద్దరు విద్యార్థులు జగిత్యాల జిల్లా పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో మృతి చెందారు. ఆ పిల్లలు ఏలా చనిపోయారో స్పష్టత లేక మిస్టరీగానే మారి సర్వత్రా ఆందోళనకు గురి చేస్తోంది. 500 మంది విద్యార్థులు ఉన్న పెద్దాపూర్ గురుకులంలో అధ్వాన్న పరిస్థితులు ఉన్నాయి. ఇద్దరు విద్యార్థులు మృతి చెంది, మరో నలుగురు అస్వస్థతకు గురైన పెద్దాపూర్ గురుకులంలో కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన భవనం ఉన్నప్పటికి కనీస సౌకర్యాలు లేక పిల్లలు పట్టించుకునే వారు కానరాక దుర్భర పరిస్థితిల్లో పిల్లలు చదువుకునే దుస్థితి నెలకొంది. 12 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న గురుకులం అపరిశుభ్రమైన వాతావరణంలో బెడ్స్ లేక నేలపై బుక్కులు, నిత్యావసర వస్తువుల మధ్యన కాలం వెల్లదీసే పరిస్థితులు నెలకొన్నాయి. కరెంట్ ఉన్నా ప్యాన్ లు ఉండవు... డైనింగ్ హాల్ ఉన్నా మెను ప్రకారం భోజనం పెట్టరు... గ్రౌండ్ ఉన్నా ఆడుకునేలా పరిసరాలు అనుకూలంగా లేని పరిస్థితులు ఉన్నాయి. ఈ దుస్థితికి కారణం ఎంటో చెప్పే నాథుడే ఉండడు. దుర్భరమైన పరిస్థితిలో పాములు, తేళ్ళు, విష పురుగులతో సావాసం చేస్తున్నారు పిల్లలు. పెద్దాపూర్ గురుకులంలో ఇద్దరు విద్యార్థులు అనుమానాస్పద స్థితిలో మృతి చెందడంతో సర్వత్రా ఆందోళన వ్యక్తం అవుతుంది. ఇద్దరు మృతి, మరో నలుగురు అస్వస్థతకు గురి కావడంతో పేరెంట్స్ భయాందోళన చెందుతూ పిల్లలను స్వగ్రామాలకు తీసుకెళ్ళారు. హాస్టల్ లో సీటు వచ్చిందంటే సంబరపడ్డాం.. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో భయపడాల్సిన వస్తుందని విద్యార్థులతోపాటు పేరెంట్స్ ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. అస్తవ్యస్తంగా ఉన్న హాస్టల్లో పిల్లలను ఉంచి చదివించాలంటే భయమేస్తుందని అంటున్నారు పేరెంట్స్. పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో ఇద్దరు విద్యార్థుల మృతి, నలుగురు విద్యార్థులు అస్వస్థత గురి కావడం విష ప్రయోగం జరిగిందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఒకప్పటి ఎస్సారెస్పీ క్యాంప్ కు సంబంధించిన గురుకుల పాఠశాల స్థలంలో ప్రస్తుతం స్థానికులు కొందరు అక్కడ మల్లికార్జున స్వామి ఆలయం నిర్మించాలని డిమాండ్ చేస్తున్నారు. డిమాండ్ లో భాగంగా ఆ స్థలం పై కన్నేసిన వారే విద్యార్థులపై విష ప్రయోగం చేసి ఉండొచ్చని అనుమానాలు విద్యార్థుల పేరెంట్ వ్యక్తం చేస్తున్నారు. అందుకు బలం చేకూర్చేలా ఓ విద్యార్థి తల్లి కృష్ణవేణి పూనకాలతో ఊగిపోతూ తన మాయే ఈ దుస్థితి కారణమని చెప్పడం అందరిని ఆలోచనలో పడేసింది. నాగేంద్రుడి రూపంలో తన మాయ చూపినా లెక్క చేయడం లేదని మహిళా పూనకం తో భవిష్యవాణి వినిపించారు. తనను కదుపాలని చూశారని, పూజలు చేయడం లేదని, అందుకే ఈ స్థితికి తీసుకొచ్చానని వెల్లడించారు. గుడి కట్టించి నిత్య పూజలతో శాంతి చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే శాంతి లేకుండా ఇలానే చేస్తానని హెచ్చరించారు పూనకాల మహిళ. ఇప్పటికే ఇద్దరు మృతి చెంది పలువురు అస్వస్థకు గురికావడంతో విద్యార్థులంతా హాస్టల్ ను ఖాళీ చేసి స్వగ్రామాలకు వెళ్లిపోయారు. వారిని మరింత భయాందోళనకు గురి చేసేలా మహిళా పూనకంతో చెప్పడం సర్వత్రా ఆందోళనకు గురిచేస్తుంది. అయితే స్థానికులు కొందరు గురుకుల పాఠశాల స్థలంపై కన్నేసి గుడి పేరుతో విద్యార్థులపై విష ప్రయోగం చేసి ఉంటారని పెరెంట్స్ కొందరు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మల్లన్న గుడి, విష ప్రయోగం పై విచారణ జరపాలని పేరెంట్స్ కోరుతున్నారు. పెద్దాపూర్ గురుకులంలో చోటు చేసుకున్న ఘటనను సీరియస్ గా పరిగణిస్తూ ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టింది. డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ పెద్దాపూర్ గురుకులంను సందర్శించి మృతిచెందిన విద్యార్థుల పేరెంట్స్ ను పరామర్శించారు. పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా చేసేందుకు 50 లక్షలు మంజూరు చేశారు. గత ప్రభుత్వం 10 ఏళ్ళలో విద్య కోసం 830 కోట్లు కేటాయిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఏడాది 5 వేల కోట్లు బడ్జెట్ లో కేటాయించిందని, వాటితో భవనాలు లేని పాఠశాలలకు శాశ్వత భవనాలు, హాస్టళ్ళలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. పాఠశాల ఆవరణాలను పరిశుభ్రంగా ఉంచి ఔషధ మొక్కలు, పండ్ల మొక్కలు నాటి పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామని చెప్పారు. హాస్టల్లో పారామెడికల్ సిబ్బందిని నియమించడంతో పాటు కుక్క కాటు పాము కాటు మందులు అందుబాటులో ఉంచుతామని పెరిగిన ధరలకు అనుగుణంగా డేట్ చార్జీలు పెంచి పౌష్టికాహారం అందిస్తామన్నారు. ఎమ్మెల్యే, మంత్రి కలెక్టర్ నెలకు ఒక్కసారి హాస్టల్ ను సందర్శించి పిల్లలతో ఒక్కరోజు గడిపేలా చర్యలు చేపడుతాన్నారు. మృతి చెందిన ఇద్దరు విద్యార్థుల కుటుంబానికి ఐదు లక్షల చొప్పున ఎక్స్గ్రేషియా తో పాటు కుటుంబంలో ఒకరికి కాంట్రాక్ట్ ఉద్యోగం, ఇళ్ళు లేని వారికి ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేస్తామని ప్రకటించారు. సంక్షేమ హాస్టళ్ళు, గురుకుల పాఠశాలలు సమస్యలతో సతమతమవుతుంటే మొన్నటి వరకు ఏలి ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ ఆద్యాయన కమిటీ వేసింది.

పరిస్థితులను అధ్యయనం చేసేందుకు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో కమిటీ వేశారు. నాలుగైదు రోజుల్లో 20 నుంచి 30 సంక్షేమ హాస్టళ్లు గురుకుల పాఠశాలను కమిటీ సందర్శించి ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్యే కేటీఆర్ స్పష్టం చేశారు. రాజకీయాలు చేయడం కోసం కాదన్నారు. నిర్మాణాత్మకమైన సూచనలు సలహాలు ఇచ్చేందుకు కమిటీ నివేదిక తయారు చేసి ఇస్తుందని తెలిపారు. సంక్షేమ హాస్టల్లో మానవ తప్పిదాలతో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఎవరిపైనో నింద వేయడమో, దేవుడిపైనే భారం వేయడమో కాకుండా, ఎవరి పని వారు నిర్లక్ష్యం లేకుండా సకాలంలో చేస్తే ఇలాంటి పరిణామాలు ఉత్పన్నంకావంటున్నారు సామాజిక వేత్తలు.

# విదేశాలకు వందే భారత్....

చెన్నై: మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైల్వేలో భారీ మార్పులు సంభవించాయి. దాదాపు దేశంలోని ప్రధాన పట్టణాలకు మూడో లైన్ వేయడంతో పాటు గూడ్స్ అండ్ ప్యాసింజర్ లాంటి రైళ్లు ఎక్కడా ఆగకుండా పరుగులు తీస్తున్నాయి. దీంతో ప్రయాణికుల రవాణాతో పాటు వాణిజ్యం కూడా పెరుగుతోంది. రైల్వేలో ఇప్పటికే వందే భారత్ లాంటి అన్ని వసతులతో కూడిన రైళ్లు ప్రధాన పట్టణాలకు పరుగులు తీయడమే కాకుండా.. దగ్గరి, దగ్గరి ప్రాంతాలకు వందే భారత్ మెట్రో వస్తోంది. వీటిని విజయవంతం పరీక్షించిన అధికారులు ప్రధాన పట్టణాల్లో నడిపేందుకు సిద్ధం చేస్తున్నారు. అయితే వీటిని ఎగుమతి చేయాలని భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్ నిర్ణయించింది. సమీప భవిష్యత్తులో తన ఆదాయానికి రక్షణ కల్పించుకోవడంతో పాటు రైలు, మెట్రో విభాగం అత్యంత ముఖ్యమైన సహకారాన్ని అందజేస్తుందని అంచనా వేస్తోంది. రాబోయే కొన్నేళ్లలో వందే భారత్, వందే భారత్ మెట్రో రైళ్ల ఎగుమతి ఆర్డర్‌లను పొందాలని కంపెనీ ఆ దిశగా అడుగులు వేస్తోంది. బీఈఎంఎల్ ఛైర్మన్ శంతను రాయ్ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, 'మొదట స్వదేశీ వందే భారత్ రైళ్లను ప్రారంభించడమే ప్రాధాన్యత. కానీ వచ్చే ఏడాది, మేము ఎగుమతి విషయంలో ఏదైనా ఆశించాలని అనుకుంటున్నాము. బీఈఎంఎల్ ప్రస్తుతం భారతీయ రైల్వేల కోసం వందే భారత్ స్లీపర్ రైలు సెట్ మొదటి నమూనాను తయారు చేస్తోంది. ఇది రాబోయే నెలల్లో విడుదల అవుతుందని బీఈఎంఎల్ తెలిపింది. మేక్ ఇన్ ఇండియా చొరవను వేగవంతం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నం. ప్రస్తుతం మధ్యప్రాచ్యం, దక్షిణ అమెరికా, ఆసియా ప్రాంతంలో రైలు, మెట్రో ఎగుమతుల కోసం అవకాశాలను అన్వేషిస్తోంది' అని రాయ్ చెప్పారు. వారి టాప్ లైన్‌లో దాదాపు 10% వరకు. వృద్ధిని క్రమబద్ధీకరించడానికి, బీఈఎంఎల్ ఈ ఆర్థిక సంవత్సరంలో తన కార్యకలాపాలను పునర్వ్యవస్థీకరించింది. మైనింగ్, నిర్మాణం, రక్షణ, రైల్వే, మెట్రో అనే మూడు కీలక విభాగాలపై దృష్టి సారించింది. కంపెనీ ఈ విభాగాల్లో 11 వ్యూహాత్మక వ్యాపార యూనిట్లను (రాఃజ) ఏర్పాటు చేసింది, ప్రతి ఒక్కటి అఝా నేతృత్వంలో ఎక్కువ నిర్ణయాధికారం, కార్యకలాపాలపై మెరుగైన నియంత్రణను కలిగి ఉంటుంది. జూన్ 30, 2024తో ముగిసిన త్రైమాసికంలో బీఈఎంఎల్ ఏకీకృత నికర నష్టం రూ. 70 కోట్లకు తగ్గింది, అయితే కంపెనీ టాప్‌లైన్‌లో 10 శాతం వృద్ధిని సాధించింది. లాభదాయకతకు సంబంధించి, గత సంవత్సరం పని తీరు గత సంవత్సరాల కంటే మెరుగ్గా ఉందని రాయ్ పేర్కొన్నారు. 'ఈ సంవత్సరం, మేము ఎబిటెడ్ వృద్ధికి 13 శాతం వద్ద 100 బేసిస్ పాయింట్లు ఇచ్చాం. సమీప భవిష్యత్తులో 16 శాతం నుంచి 17 శాతానికి చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నాం' అని ఆయన చెప్పారు. బీఈఎంఎల్ దాని భవిష్యత్తు అవకాశాల గురించి ఆశాజనకంగా ఉంది. రైలు, మెట్రో మరియు రక్షణ రంగాల్లో తన లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేస్తోంది.

# అండర్ గ్రౌండ్ మెట్రో...

హైదరాబాద్: మెట్రో సర్వీసులు ప్రస్తుతం దేశంలోని పలు నగరాల్లో అందుబాటులో ఉన్నాయి. హైదరాబాద్‌లో మెట్రో జనాదరణ పొందింది. ఇప్పటి వరకు రాజధాని నగరంలో మెట్రో తొలి దశలో నిర్మించినవన్నీ ఆకాశ మార్గాలే. ఎయిర్‌పోర్టు కారిడార్ లో ఆకాశమార్గంతో పాటు మొదటిసారిగా భూమి పై కొంచెం, భూగర్భంలో మరికొంచెం దూరం నిర్మించేలా సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక లో పొందుపరిచారు. ఈ నేపథ్యంలోనే నూతన మెట్రో మార్గాలు కూడా నగర వాసులకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటి వరకు ఎలివేటెడ్ మార్గాలు ప్రయాణికులకు అందుబాటులో ఉండగా ఇప్పుడు మాత్రం భూగర్భం మెట్రో మార్గాన్ని అందుబాటులోకి తీసుకురానున్నారు. ప్రస్తుతం నాగోల్ నుంచి రాయదుర్గం వరకు మెట్రో అందుబాటులో ఉంది. అయితే రెండో దశలో దీనిని ఎల్బీనగర్, చాంద్రాయణ గుట్ట, మైలార్‌దేవ్ పల్లి, జల్‌పల్లి, పీ7 రోడ్ , శంషాబాద్ ఎయిర్ పోర్టు వరకు 33.1 కిలో మీటర్ల మేర పొడగించనున్నారు. ఈ ప్రతిపాదిక మార్గంలో నాగోల్ నుంచి లక్ష్మీగూడ వరకు 21.4 ఎలివేటెడ్ మార్గం ఉంది. అక్కడ నుంచి పీ 7 రోడ్డు ఎయిర్ పోర్టు ప్రాంగణ సరిహద్దు వరకు 5.28 కిలో మీటర్ల మేర భూమార్గం ఉంది. అయితే అక్కడి నుంచి టెర్మినల్ వరకు 6.42 కిలో మీటర్ల మార్గంలో అండర్ గ్రౌండ్ మార్గం నిర్మించనున్నారు. నగరంలో ఇదే తొలి అండర్ గ్రౌండ్ మార్గం అవుతుంది. అలాగే ఇక్కడ కార్గో, టెర్మినల్, ఏకోసిటీ స్టేషన్లు కూడా నిర్మించడంతో పాటు డిపోను కూడా ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన కూడా ఉంది. ఈ సారి రెండవ దశ మెట్రోలో 1.5 కిలో మీటరుకు ఒక స్టేషన్ ఉండేలా మొత్తం 22 స్టేషన్లు నిర్మించనున్నారు. వీటిలో కొన్నింటిని భవిష్యత్తు అవసరాల కోసం ఫ్యూచర్ స్టేషన్లుగానూ ఉంచనున్నారు. అలాగే నాగోల్ ఎల్బీనగర్, చాంద్రాయణ గుట్ట, మైలార్‌దేవ్ పల్లి వద్ద ఇంటర్ చేంజ్‌స్టేషన్లు కూడా ఉంటాయి. ఇందుకు సంబంధించి ఇప్పటికే డీపీఆర్ కూడా పూర్తయింది. రాయదుర్గం నుంచి నాగోల్ వరకు ప్రస్తుతం ఉన్న మెట్రో రైలు మార్గాన్ని ఇక నుంచి ఎల్బీనగర్, చాంద్రాయణగుట్ట, మైలార్‌దేవ్‌పల్లి, జల్‌పల్లి, పీ7 రోడ్, శంషాబాద్ విమానాశ్రయం వరకు 33.1 కి.మీ. వరకు విస్తరించేలా రెండో దశలో ప్రతిపాదించారు. ఇక్కడ రహదారిపై డివైడర్ స్థలం చాలా విశాలంగా ఉంటుంది. నిర్మాణ వ్యయం తగ్గేందుకు భూమార్గంలో మెట్రో నిర్మించేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గతంలో సూచించారు. బేసిక్ స్టడీ చేశాక స్వల్పదూరం భూమార్గంలో తీసుకెళ్లేలా డీపీఆర్‌లో ప్రతిపాదించారు. విమానాశ్రయ కాంపౌడ్ సరిహద్దు నుంచి టెర్మినల్ వరకు 6.42 కి.మీ. అండర్ గ్రౌండ్లో మెట్రో నిర్మించనున్నారు. ఇది నగరంలో మొదటి భూగర్భ మార్గం కానుంది. ఇక్కడ మూడు స్టేషన్లు ? కార్గో, టెర్మినల్, ఏరోసిటీ రాబోతున్నట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా ఇక్కడ డిపో నిర్మించాలని ప్రతిపాదించారు.

# వేణుస్వామి అడ్డంగా ఇరుక్కున్నాడే



హైదరాబాద్: జ్యోతిష్యం పేరుతో సెలెబ్రిటీలపై ఇష్టమొచ్చినట్టు వ్యాఖ్యలు చేస్తూ ఎల్లప్పుడూ వివాదాల్లో ఉండే వేణు స్వామి, రీసెంట్ నాగ చైతన్య ? శోభిత నిశ్చితార్థం చేసుకున్న సందర్భంగా వారి జాతకం చెప్తూ, మరో మూడేళ్ళలో వీళ్ళు ఒక స్త్రీ కారణంగా విడిపోతారు అంటూ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తీవ్రమైన వివాదాలకు దారి తీసింది. ఇంతకు ఇలాంటి కామెంట్స్ ఆయన ఎన్ని చేసినా కూడా సమస్యల్లో చిక్కుకోలేదు. కానీ ఈసారి మాత్రం వేణు స్వామి కి చాలా పెద్ద దెబ్బ తగిలేలా ఉంది. ఆయనకి మహిళా కమీషన్ నుండి ఉత్తర్వులు వచ్చాయి. కొత్తగా నిశ్చితార్థం చేసుకున్న అమ్మాయి పట్ల అనుచితంగా, ఆమె అనుమతి లేకుండా జాతకం చెప్పడమే కాకుండా, ఆమె మనస్సు నొచ్చుకునేలా అలాంటి వ్యాఖ్యలు ఎందుకు చెప్పారో ఈ నెల 22 వ తారీఖున కమీషన్ కి వచ్చి వివరణ ఇవ్వాలని, లేనిచో చట్టపరమైన చర్యల కోసం ముందుకు పోతాము అంటూ ఉత్తర్వులు జారీ చేసారు. తెలుగు ఫిలిం జర్నలిస్ట్ అసోసియేషన్ రీసెంట్ గానే వేణు స్వామి చేసిన ఈ కామెంట్స్ పై మహిళా కమీషన్ కి ఫిర్యాదు చెయ్యగా, నేడు ఈ కార్యాచరణ జరిగింది. ఒకవేళ వేణు స్వామి కమీషన్ కి హాజరై వివరణ ఇవ్వకపోతే చట్టపరమైన చర్యలకు వాళ్ళు సిద్ధమైతే వేణు స్వామి అరెస్ట్ కాబోతున్నాడా? అంటే అవుననే చెప్పొచ్చు. ఎందుకంటే ఒకరి వ్యక్తిగత జాతకాలు వారి అనుమతి లేకుండా, పబ్లిసిటీ కోసం ఇష్టమొచ్చినట్టు వ్యాఖ్యలు చెయ్యడం ముమ్మాటికీ చట్టరీత్యా నేరమే. ఇకపోతే కాసేపటి క్రితమే వేణు స్వామి ని సమర్థిస్తూ ఆయన సతీమణి వీణ శ్రీవాణి ఒక వీడియో విడుదల చేసిన సంగతి అందరికీ తెలిసిందే. నిన్న మొన్నటి వరకు ఈమెపై సోషల్ మీడియా లో ఉన్న నెటిజెన్స్ కి ఎంతో గౌరవం ఉండేది. ఎందుకంటే ఈమె గొప్ప సంగీత కళాకారిణి. లైవ్ గా ఈమె చేసే సంగీత ప్రదర్శనలకు ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది అభిమానులు ఉన్నారు. అంతే కాదు ఈమె అనేక టాలీవుడ్ ప్రీ రిలీజ్ ఈవెంట్స్ లో కూడా లైవ్ మ్యూజిక్ పెర్ఫార్మన్స్ ఇచ్చింది. అందులో పవన్ కళ్యాణ్ ? త్రివిక్రమ్ కాంబినేషన్ లో వచ్చిన అజ్ఞాతవాసి మూవీ ప్రీ రిలీజ్ ఫంక్షన్ కూడా ఉంది. అమాయకంగా కనిపించే ఈమె ఇంత మాట్లాడగలదా అని నేడు ఆమె విడుదల చేసిన వీడియో బైట్ ని చూసి ఆశ్చర్యపోతున్నారు నెటిజెన్స్. ఇదంతా పక్కన పెడితే వేణు స్వామి ఈ ఎన్నికలలో జగన్ ఓడిపోయిన వెంటనే ఇక సెలెబ్రెటీలకు జాతకాలు చెప్పను అంటూ, మళ్ళీ నాగ చైతన్య జాతకం చెప్పాడు. ఇప్పుడు మళ్ళీ ఆయన సెలెబ్రిటీల జోలికి రాను అంటుంటే ఎవ్వరూ నమ్మడం లేదు. ఆయన అసలు మారాడని, ఒక్కసారి ఆయన్ని అరెస్ట్ చేస్తే కానీ బుద్ధి రాదంటూ సోషల్ మీడియా లో నెటిజెన్స్ పెద్ద ఎత్తున పోస్టులు పెడుతున్నారు. మరి వేణు స్వామి అరెస్ట్ అవుతాడా లేదా అనేది చూడాలి

# 40 అడుగుల మట్టి గణపతి

వరంగల్: వరంగల్ ఎల్లం బజార్‌లోని భద్రకాళి హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మొదటిసారిగా గణపతి ఉత్సవాలు ఘనంగా జరగనున్నాయి. వరంగల్ జిల్లాలో మొట్టమొదటిసారిగా మట్టితో చేసిన భారీ గణపతి విగ్రహ ప్రతిష్టాపన కావడం విశేషం. అంతేకాకుండా ఈ భారీ విగ్రహం వరంగల్ జిల్లాలోనే హైలైట్‌గా నిలవనుంది. తన సొంత ఖర్చుతో ఉత్సవాన్ని నిర్వహిస్తున్న ఉత్సవ నిర్వాకుడు ఆకుతోట సంజీవ్ ని భద్రకాళి ఆలయ ప్రధాన అర్చకులు శేషు అభినందించారు. అంతేకాకుండా ఈ భారీ మట్టి గణపతి పూర్తిగా మట్టితో తయారుచేయడంతో అందరి చూపు ఆ విగ్రహంపైనే ఉంది. ఈ విగ్రహం ఏకంగా 40 ఫిట్ల పొడవుతో భారీ మట్టి గణపతిని ప్రతిష్టించను న్నారు.

ఈ భారీ వినాయకుడు పర్యావరణ పరిరక్షణగా భావించి మట్టితో కలకత్తాకు చెందిన కళాకారులతో విగ్రహాన్ని ఏర్పాటు చేయను న్నారు. అంతేకాదు ఈ విగ్రహాన్ని ఓరుగల్లులో ఏర్పాటు చేయడంతో హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ మహాగణపతి తరువాత ఇదే నిలవనుందని నిర్వాహకులు చెబుతున్నారు. అంతేకాదు వరంగల్‌లో ఏర్పాటు చేయనున్న ఈ మట్టి వినాయక విగ్రహ నిర్మాణంలో రాగడి మట్టి, గడ్డి మాత్రమే ఉపయోగించామని నిర్వాహకుడు ఆకుతోట సంజీవ్ తెలిపారు. ఏదేమైనా ఈ గణపతి మాత్రం హైదరాబాద్ తరువాత వరంగల్ పేరు ప్రతిష్టలు తెచ్చిపెట్టేలా ఉండాలంటే ప్రతి ఏడాది ఇలాగే ప్రతిష్టించాలంటూ వరంగల్‌కు చెందిన పలువురు స్థానికులు విగ్రహ నిర్వాహకులను కోరుతున్నారు. ఇక ఈ గణపతి ప్రతిష్టాపన పూర్తి అయిన తరువాత దర్శనార్థం భక్తులను స్వామివారి దర్శనం కోసం అనుమతించనున్నట్టు విగ్రహ నిర్మాణ కమిటీ ఓ ప్రకటనలో తెలిపారు. ఇక ఈ మట్టి మహాగణపతిని ఎప్పుడు ఎప్పుడు చూస్తామో అంటూ భక్తులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. మరి వరంగల్‌లో మొట్టమొదటి సారిగా ప్రతిష్టించడంపై మీరేమనుకుంటున్నారో మీ అభిప్రాయాన్ని మాకు తెలియజేయండి

# ఈ సారైనా ఆమోదం లభించేనా..?

## ఆశతో కోదండరామ్, అలీఖాన్

హైదరాబాద్: తెలంగాణలో పెద్దల సభకు సభ్యుల ఎంపిక ప్రభుత్వానికి సవాల్‌గా మారింది. ముఖ్యంగా గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ నియామకం పై కొంతకాలంగా కొనసాగుతున్న వివాదం ఎటువంటి మలుపు తీసుకుంటుందోననే చర్చ జరుగుతోంది. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ఉద్యమ నేత, టీజేఎస్ అధినేత ప్రొఫెసర్ కోదండరాం, సియాసిత్ ఎడిటర్ అమిర్ అలీఖాన్ పేర్లను ప్రభుత్వం సిఫార్సు చేసింది. ఐతే ఈ ఇద్దరి పేర్లను గతంలోనే సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం గవర్నర్‌కు సిఫార్సు చేయగా, వెంటనే ఆమోదం లభించింది. ఐతే ఈ నియామకం పై ప్రతిపక్షానికి చెందిన ఉద్యమకారుడు దాసోజ్ శ్రవణ్ అభ్యంతరం చెబుతూ కోర్టుకు ఎక్కడంతో ఫుల్‌స్టాప్ పడింది. ఆ తర్వాత మరోసారి ప్రభుత్వ పరిశీలనకు కోర్టు ఆదేశించడంతో. తాజాగా మళ్లీ కోదండరాం, అమిర్ అలీఖాన్ పేర్లనే సిఫార్సు చేసింది ప్రభుత్వం. గవర్నర్ కోటా కింద రాష్ట్ర ప్రభుత్వం సభ్యులను నామినేట్ చేసే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం రాష్ట్రంలో గవర్నర్ కోటాలో రెండు ఖాళీగా ఉన్నాయి. వీటికి గత ప్రభుత్వం దాసోజు శ్రావణ్, కుర్రా సత్యనారాయణ పేర్లను ప్రతిపాదించింది. అయితే ఈ ఇద్దరికీ రాజకీయ నేపథ్యం ఉందనే కారణంతో అప్పటి గవర్నర్ తమిళిసై ప్రభుత్వ నిర్ణయాన్ని ఆమోదించ లేదు. ఇద్దరి పేర్లను తిరస్కరించారు. ఈలోగా ఎన్నికలు రావడం బీఆర్ఎస్ సర్కార్ ఓడి.. కాంగ్రెస్ అధికారం చేపట్టడం చకచకా జరిగిపో యింది. ఇక ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత ప్రొఫెసర్ కోదండరాం, అమిర్ అలీఖాన్ పేర్లను సిఫార్సు చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. దీనికి అప్పటి గవర్నర్ తమిళిసై ఆమోదం తెలిపారు. అయితే గవర్నర్ నిర్ణయం పై అభ్యంతరం వ్యక్తం చేస్తూ దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణ హైకోర్టులో కేసు వేయడంతో ఎమ్మెల్సీ నియామక ప్రక్రియ పెండింగ్‌లో పడిపోయింది. తాము రాజకీయ నేపథ్యం ఉన్నవారమంటూ గవర్నర్ తమ నియామకాలను తిరస్కరించిందని? ఇప్పుడు కోదండరాం పేరుకు ఎలా ఆమోదం తెలుపుతారన్నదే దాసోజు వాదన. ఏకంగా జనసమితి అనే పార్టీ అధ్యక్షుడిని గవర్నర్ కోటాలో నియమించడం ఎలా సరైందంటూ ప్రశ్నిస్తున్నారు శ్రవణ్ గవర్నర్ కోటా ఎమ్మెల్సీ వ్యవహారం కోర్టుకెక్కడంతో 8 నెలలుగా పెండింగ్‌లో పడిపోయింది. దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణ పిటిషన్లను విచారించిన హైకోర్టు? కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సిఫార్సులను అమలు చేయకుండా హోల్డ్‌లో పెట్టేసింది. కొత్తగా మళ్లీ నియామకాలను చేపట్టాలని ప్రభుత్వానికి సూచించింది హైకోర్టు. దీంతో ప్రొఫెసర్ కోదండరాం ఆశలపై నీళు జల్లినట్లైంది. ఐతే ప్రభుత్వం తాజాగా కోదండరాం పేరును సిఫార్సు చేయడం, దీనిపై మళ్లీ కోర్టుకు వెళతానని దాసోజు శ్రవణ్ హెచ్చరిస్తుండటంతో ఈ పొలిటికల్ వార్ ఆసక్తికరంగా మారింది. గవర్నర్ మారడం. ఇన్‌చార్జ్ గవర్నర్ కొంత కాలం ఉండటంతో ఎమ్మెల్సీ ఖాళీ స్థానాల భర్తీ అంశం ఇన్నాళ్లూ వాయిదా పడుతూ వచ్చింది. ప్రస్తుతం కొత్త గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ బాధ్యతలు స్వీకరిం చడంతో మళ్లీ ఎమ్మెల్సీ నియామక ప్రక్రియ తెరపైకి వచ్చింది. లాస్ట్ క్యాబినేట్ సమావేశంలో ఖాళీ ఎమ్మెల్సీ స్థానాల భర్తీపై నిర్ణయం తీసుకున్నారు. మళ్లీ కోదండరాం, అమిర్ అలీఖాన్ పేర్లను క్యాబినెట్ లో తీర్మానిం చారు. ప్రస్తుతం ఈ అంశం గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉంది. గవర్నర్ ఇంకా ఆమోదించకపోయినా, కోదండరాం, అమిర్ అలీఖాన్ పేర్లపై బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ ఇప్పటికీ మొండిపట్టుదలే ప్రదర్శిస్తు న్నారు. ఇప్పటికే కోదండరామ్‌కు లేఖ రాశారు. ఒక ఉద్యమ నేతగా.. సహచర ఉద్యమకారుడికి అన్యాయం చేయొద్దంటూ అభ్యర్థిస్తున్నారు దాసోజు. క్యాబినెట్ సిఫార్సును గవర్నర్ ఆమోదిస్తే.. మరోసారి న్యాయసా నాన్ని ఆశ్రయిస్తానంటూ హెచ్చరిస్తున్నారు. పాత కేసు కూడా ఇంకా కంప్లీట్ కాలేదని ప్రభుత్వం మాత్రం గవర్నర్ కోటా అంశానికి పాత పేర్లనే మళ్లీ పంపడంపై కోర్టులో సవాల్ చేస్తా నంటున్నారు శ్రవణ్. దీంతో ఉద్యమకారులైన ప్రొఫెసర్ కోదండరాం, శ్రవణ్ మధ్య ఎమ్మెల్సీ వార్ కంటిన్యూ అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయంటున్నారు.

# అధికారం... ప్రదానం...

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. పాలనలో తనదైన శైలిని చూపుతున్నారు. మంత్రి పదవి కూడా చేపట్టకుండా సీఎం పదవి దక్కించుకున్న రేవంత్.. ఇటు ప్రజల్లో.. అటు అధిష్టానం దృష్టిలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మామీలు అమలు చేస్తూ.. ప్రజలకు దగ్గరవుతున్నారు. రుణమాఫీతో రైతులకు మరింత దగ్గరయ్యారు. ఫ్రీ బస్, రూ.500లకే గ్యాస్ సిలిండర్ కారణంగా మహిళల మన్ననలు అందుకున్నారు. ఇక ప్రతిపక్ష బీఆర్ఎస్‌ను దెబ్బతీసేందుకు వ్యూహాత్మకంగా ఆపరేషన్ ఆకర్ష్ చేపడుతున్నారు. ఇక్కడ కూడా ప్రజల నుంచి వ్యతిరేకత రాకుండా జాగ్రత్త పడుతున్నారు. ప్రభుత్వాన్ని కూలుస్తామన్నందుకే చేరికలను ప్రోత్సహిస్తున్నట్లు చెబుతున్నారు. ఇలా ఆపరేషన్ ఆకర్ష్‌లో మొదట కాంగ్రెస్ గూటికి చేరిన ఎమ్మెల్యే దానం నాగేందర్. బీఆర్ఎస్ టికెట్‌పై ఖైరతాబాద్ నుంచి గెలిచిన దానం.. అధికారం ఎక్కడ ఉంటే.. అక్కడ ఉంటారన్న ముద్ర ఉంది. అందుకే బీఆర్ఎస్ ఓడిపోయి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నెలకే హస్తం నేతలతో టచ్‌లోకి వచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడమే ఆలస్యం.. వచ్చి గాంధీ భవన్‌లో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. సికింద్రాబాద్ ఎంపీగా కాంగ్రెస్ తరఫున పోటీ చేశారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయలేదు. ప్రస్తుతం దానంపై అనర్హత పిటిషన్‌పై తీర్పు పెండింగ్‌లో ఉంది. ఇదిలా ఉంటే.. తాజాగా దానం నాగేందర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి ఝలక్ ఇచ్చారు. ఓ ఇంటి గోడను కూల్చిన కేసులో దానంపై కేసు నమోదుకు సీఎం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అధికారం కోసం పాకులాడే నేతల్లో మొదటి వ్యక్తి దానం నాగేందుర్. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్ నేతృత్వంలో దానంకు కాంగ్రెస్ టికెట రాలేదు. దీంతో మరుసటి రోజే టీడీపీలో చేరి ఆ పార్టీ తరఫున పోటీచేసి గెలిచారు. కానీ, ఆ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. దీంతో నెలకే దానం.. తిరిగి నాటి ముఖ్యమంత్రి వైఎస్సార్‌ను కలిశారు. కాంగ్రెస్‌లో చేరతానని వేడుకు న్నారు. వైఎస్సార్ రాజనీతి మేరకు ఎమ్మెల్యే పదవికా రాజీనామా చేసి రావాలని సూచించారు. దీంతో రాజీనామా చేసి మళ్లీ కాంగ్రెస్ తరఫున పోటీ చేశారు. కానీ ఓడిపోయారు. అయినా వైఎస్సార్ దానం నాగేందం్‌ను దగ్గరుండి చూసుకున్నారు. అప్పట నుంచి హైదరాబాద్‌లో దానం దందాలు మొదలు పెట్టారు. తెలంగాణ వచ్చాక కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్ గూటికి చేరారు. అక్కడ పదేళ్లు ఉండి.. దందాలు కొనసాగిం చారు. ఇక గతేడాది కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఇప్పుడు కాంగ్రెస్ గూటికి వచ్చారు. ఇక్కడ మళ్లీ స్వేచ్ఛగా దందాలు మొదలు పెట్టారు. ఇక దానం రూల్స్ విభిన్నంగా ఉంటాయి. దందాలు పెట్టించు కోవడం దాదాగిరి చేయడం ఆయనకు ఇష్టం. అందుకే న్యాయం చేయాలని ఎవరు ముందు వస్తే వారికే న్యాయం చేస్తాడు. కబ్జాకోరే వచ్చి న్యాయం చేయాలన్నా.. బాధితులకు ధమ్కీ ఇస్తాడు. ముందు వచ్చినవాడితే న్యాయం అని నమ్ముతాడు. ఈ క్రమంలోనే తాజాగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన భూమిలో ఉన్న కాంపౌండ్ వాలన్ ను కూల్చి వేశారు. దీంతో జీహెచ్‌ఎంసీ అధికారులు దానంపై పోలీసు లకు ఫిర్యాదు చేశారు. పోలీసులు వెంటనే సీఎంవోను సంప్రదిం చారు. వారు సీఎం రేవంత్‌రెడ్డితో జరిగిన విషయం చెప్పారు. వెంటనే కేసు నమోదు చేయాలని సీఎం ఆదేశిం చారు. దీంతో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఆయనతోపాటు ఆయన అనుచరులపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. జూబ్లీహిల్స్ రోడ్డు నెంబరు 69లోని నందగిరి హిల్స్ లోని గురుబ్రహ్మ నగర్ కాలనీలో 800 గజాల స్థలంలో ఉన్న ప్రహరీ గోడను దానం నాగేందర్ అనుచరులు కూల్చివేశారు. ఆయన అనుచరులు గోపాల్ నాయక్, రాంచదర్ ఈ గోడను కూల్చి వేయించారు. దీనిపై జీహెచ్‌ఎంసీ అధికారులు చేసిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు.

**నేను లోకల్ అంటున్న దానం**

ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ ఏవీ రంగనాథ్ పై ఎమ్మెల్యే దానం నాగేందర్ ఫైర్ అయ్యారు. రంగనాథ్ కు కొత్తగా వచ్చిన పదవి ఇష్టం లేనట్లు ఉందన్నారు. అందుకే తనపై కేసులు పెట్టారని మండిపడ్డారు. అధికారులు వస్తుంటారు, పోతుంటారు.. నేను లోకల్ అంటూ వార్నింగ్ ఇచ్చారు దానం. నందగిరి హిల్స్ హుడా లేఔట్ లో ప్రజలకు ఇబ్బంది కలుగుతోందని తెలిసి తాను అక్కడికి వెళ్లానని దానం చెప్పారు. అక్కడ జరిగిన విషయాన్ని రంగనాథ్ దృష్టికి తీసుకెళ్లానని తెలిపారు. అక్కడి ప్రజల సమస్యలు పరిష్కరించడం తన బాధ్యతని ఆయన స్పష్టం చేశారు. నందగిరి హిల్స్ ఘటనపై అధికారులకు ప్రివిలేజేషన్ నోటీసులు ఇస్తానని దానం నాగేందర్ చెప్పారు. అధికారులపై చట్టపం^మైన చర్యలు తీసుకుంటానన్నారు. ఈ విషయాన్ని సీఎం రేవంత్ దృష్టికి తీసుకెళ్తానన్నారు. గతంలోనూ తనపై కేసులు పెట్టారని, ఇప్పటి కేసులు తనకు కొత్తేమీ కాదన్నారు. పేదల కోసం ఎన్ని కేసులైనా భరిస్తానన్నారు. అంతకుముందు నంది హిల్స్ ఘటనలో ఎమ్మెల్యే దానం నాగేందర్ తో పాటు మరికొందరిపై జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 69లో ప్రభుత్వ స్థలంలో ప్రహరీని ఈ నెల 10న కొందరు గుర్తు తెలియని వ్యక్తులు కూల్చేసినట్లు అధికారులు గుర్తించారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ సమక్షంలో గురు బ్రహ్మ నగర్ కి చెందిన గోపాల్ నాయక్, రాంచందర్ నాయక్ తదిత రులు కూల్చివేత ఘటనలో ఉన్నట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. ప్రహరీ కూల్చివేతతో రూ.10 లక్షల మేర నష్టం వాటిల్లిందని ఫిర్యాదు చేశారు. ఈ కేసులో దానం నాగేందర్ ను ఏ-3గా పోలీసులు చేర్చారు.

# పెద్ద గోల్కొండ ఓఆర్ఆర్‌పై ఘోర రోడ్డు ప్రమాదం.. ఐదుగురి మృతి

హైదరాబాద్: రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పెద్ద గోల్కొండ ఔటర్ రింగ్ రోడ్డుపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తుఫాను వాహనాన్ని మారుతి బెలెనో కారు ఢీకొట్టింది.

ఈ ఘటనలో అయిదుగురు మృత్యువాతపడ్డారు. మరో అయిదుగురికి తీవ్ర గాయాలు అవ్వగా, ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. తుక్కుగూడ నుంచి శంషాబాద్‌కు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.



# ఆటోను ఢీకొన్న లారీ, ఒకరు మృతి

హైదరాబాద్: జోగులాంబ గద్వాల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఆటోను లారీ ఢీ కొట్టడంతో ఒకరు మృతి చెందగా మరో 17 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ విషాదకర సంఘటన ఉండవెల్లి మండలం 44వ జాతీయ రహదారిపై జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. ముందు వెళ్తున్న ఆటోను లారీ ఢీకొట్టడంతో లక్ష్మీదేవి అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులను కర్నూలు ప్రభుత్వ దవాఖానకు108 హైవే అంబులెన్స్ ద్వారా తరలించారు. కాగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు జిల్లా తాంద్రపాడు గ్రామానికి చెందిన మహిళా కూలీలు ఉండవెల్లి మండలం కంచుపాడు గ్రామానికి రోజు వ్యవసాయ కూలీ పనులకు వెళ్తున్నారు.



# అందుకే కోహ్లీ, రోహిత్ ఆడటం లేదు: జై షా

అనంతపురం, బెంగళూరు వేదికలుగా సెప్టెంబర్ 5 నుంచి దేశవాళీ టోర్నీ దులీప్ ట్రోఫీ ఆరంభం కానుంది. ఈ టోర్నీ కోసం బీసీసీఐ బుధవారం నాలుగు జట్లను ప్రకటించింది.

శుభ్‌మన్ గిల్, అభిమన్యు ఈశ్వరన్, రుతురాజ్ గైక్వాడ్, శ్రేయస్ అయ్యర్ కెప్టెన్లుగా వ్యవహరించనున్నారు. ఈ టోర్నీలో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీలు ఆడుతారని ముందునుంచి ప్రచారం జరిగినా.. వారికి బీసీసీఐ సెలెక్టర్లు విశ్రాంతి ఇచ్చారు. ఇద్దరు స్టార్లకు ఎందుకు విశ్రాంతి ఇచ్చారో బీసీసీఐ సెక్రటరీ జై షా వివరణ ఇచ్చారు.

భవిష్యత్ సిరీస్‌లను దృష్టిలో పెట్టుకొనే రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలతో పాటు మరికొంత మంది సీనియర్ ఆటగాళ్లకు దులీప్ ట్రోఫీ నుంచి మినహాయింపు ఇచ్చామని జై షా చెప్పారు. 'రోహిత్, కోహ్లీ వంటి సీనియర్ ఆటగాళ్లను దులీప్ ట్రోఫీ ఆడాలని మేం ఆదేశించలేం. వారికి గాయాలయ్యే ప్రమాదం ఉంటుంది. మీరు గమనించినట్లయితే.. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్‌లలో ఏ అంతర్జాతీయ ఆటగాడు కూడా దేశవాళీ క్రికెట్ ఆడడు. మేం ఆటగాళ్లను గౌరవంగా చూసుకోవాలి' అని జై షా పేర్కొన్నారు.



దేశంలో ఉద్రిక్త వాతావరణం ఉన్న నేపథ్యంలో రాబోయే మహిళల టీ20 ప్రపంచ కప్ నిర్వహణకు సహకారం అందించాలని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు బీసీసీఐని కోరింది. దీనిపై జై షా మాట్లాడుతూ%%
'బంగ్లా క్రికెట్ బోర్డు విజ్ఞప్తి చేసినమాట వాస్తవమే. అయితే వీలుకాదని చెప్పేశాం. టోర్నీ సమయంలో మనకు వర్షాకాలం. వచ్చే ఏడాది మహిళల వన్డే ప్రపంచకప్‌కు భారత్ ఆతిథ్యం ఇస్తోంది. వరుస ప్రపంచ కప్‌లను నిర్వహించడం కష్టం' అని వెల్లడించారు.

# డే/నైట్ టెస్టులు భారత్‌లో వర్కౌట్ కావు.. కారణమిదే: జైషా

ప్రతి సిరీస్‌లో కనీసం ఒక్క డే/నైట్ టెస్టు లేదా పింక్ టెస్టు ఏర్పాటుచేయడం ఇప్పుడు సాధారణమైంది. కానీ, భారత్ వేదికగా జరిగే సిరీసుల్లో మాత్రం పింక్ టెస్టు ఆడటం లేదు.

చివరిసారిగా 2022లో శ్రీలంకతో టీమ్ఇండియా తలపడింది. ఇప్పటివరకు కేవలం మూడు మ్యాచులే జరిగాయంటే ఆశ్చర్యంగానూ ఉంది కదా.. అయితే, భారత్‌లో ఇలాంటి టెస్టులకు చోటు ఎందుకు కల్పించడం లేదనే ప్రశ్నలకు బీసీసీఐ కార్యదర్శి జైషా సమాధానం ఇచ్చారు. వచ్చే నెలలో భారత్ పర్యటనకు బంగ్లా రానుంది. రెండు టెస్టులు, మూడు టీ20లు ఆడనుంది.

"భారత్‌లో పింక్ టెస్టులు ఆడకూడదనే నిబంధనలు ఏమీ లేవు. అయితే, ఇక్కడ డే/నైట్ మ్యాచ్‌లను ఆడిస్తే కేవలం రెండు రోజుల్లోనే ఫలితం వచ్చేస్తుంది. దీనివల్ల అభిమానులు, బ్రాడ్‌కాస్టర్లు ఆర్థికంగా నష్టపోతారు. వారి మనోభావాలను గౌరవించాల్సిన అవసరం ఉంది. టెస్టు మ్యాచ్‌కు వెళ్లే అభిమాని ఐదు రోజులపాటు చూడాలని టికెట్‌ను కొనుగోలు చేస్తాడు. కేవలం రెండున్నర, మూడు రోజుల్లోనే మ్యాచ్ ముగిసిపోతే తీవ్ర నిరాశకు గురవుతాడు. మిగతా రోజులకు రిఫండ్ కూడా ఉండదు. ఇది భావోద్వేగంతో కూడుకున్న వ్యవహారం" అని జైషా తెలిపారు. ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్ ఫైనల్, ఐపీఎల్‌కు మధ్య తగినంత వ్యవధిని ఉంచుతామని జైషా హామీ ఇచ్చారు. సాధారణంగా ఐపీఎల్ ముగిసేసరికి మే చివరి అవుతుంది. వచ్చే ఏడాది జూన్‌లో డబ్ల్యూటీసీ ఫైనల్ జరగనుంది. మళ్లీ టెస్టు ఫార్మాట్‌లోకి రావాలంటే క్రికెటర్లకు ఎక్కువ సమయం అవసరమవుతుంది.

బంగ్లా విజ్ఞప్తి చేసినా..

తమ దేశంలో ఉద్రిక్త వాతావరణం ఉన్న నేపథ్యంలో రాబోయే మహిళల టీ20 ప్రపంచ కప్ (అక్టోబర్‌లో) నిర్వహణకు భారత్ సహకారం అందించాలని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు కోరింది. అయితే,



దీనిని బీసీసీఐ తిరస్కరించినట్లు జైషా తెలిపారు. "బంగ్లా క్రికెట్ బోర్డు మాకు విజ్ఞప్తి చేసినమాట వాస్తవమే. కానీ, వీలుకాదని చెప్పేశాం. మనకు అప్పుడు వర్షాకాలం. వచ్చే ఏడాది మహిళల వన్డే ప్రపంచకప్‌కు మనమే ఆతిథ్యం ఇవ్వనున్నాం. వరుస ప్రపంచ కప్‌లను నిర్వహించడం చాలా కష్టం" అని జైషా వెల్లడించారు.

కొత్త ఎన్‌సీఏలో అథ్లెట్లకూ సేవలు

త్వరలో ప్రారంభం కానున్న జాతీయ క్రికెట్ అకాడమీ కొత్త క్యాంపస్‌లో అథ్లెట్లకూ సేవలు అందిస్తామని జైషా వెల్లడించారు. "నీరజ్ చోప్రా వంటి ఒలింపిక్ అథ్లెట్లకూ మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో ఉన్నాం. త్వరలోనే కొత్త ఎన్‌సీఏను ప్రారంభిస్తాం. ఇందులో మూడు ప్రపంచస్థాయి మైదానాలు, 45 ప్రాక్టీస్ పిచ్‌లు, ఇండోర్ క్రికెట్ పిచ్‌లు, ఒలింపిక్ సైజ్ స్విమ్మింగ్ ఫూల్ తదితర సదుపాయాలు ఉన్నాయి. మౌలిక వసతులు ప్రస్తుత, రాబోయే క్రీడాకారులకు ఉపయోగపడతాయి" అని పేర్కొన్నారు.

# బంగ్లా క్రికెట్ టెస్టు జట్టులోకి.. పదవీచ్యుతుడైన ఎంపీ రీఎంట్రీ

ఇంటర్నెట్ డెస్క్: బంగ్లాదేశ్ అల్లర్ల నేపథ్యంలో షేక్ హసీనా ప్రభుత్వం రద్దవడంతో ఎంపీ పదవిని కోల్పోయాడు ప్రముఖ క్రికెటర్ షకీబ్ అల్‌హసన్.

ఈ పరిణామాలతో మాజీ ప్రధాని హసీనాకు మద్దతుదారు అయిన అతడి క్రికెట్ కెరీర్‌పై ఇన్నాళ్లు నీలినీడలు కమ్ముకున్నాయి. అయితే, తాజాగా షకీబ్ ను బంగ్లా జట్టులోకి తిరిగి తీసుకునేందుకు అక్కడి తాత్కాలిక ప్రభుత్వం అనుమతినిచ్చింది. దీంతో పాక్‌తో టెస్టు సిరీస్ కోసం అతడు సన్నద్ధమవుతున్నాడు.

హసీనా, అవామీ లీగ్‌తో సంబంధాలున్నప్పటికీ అతడిని జట్టులోకి తీసుకునేందుకు తాత్కలిక ప్రభుత్వంలోని క్రీడల మంత్రి ఆసిఫ్ మహమూద్ అనుమతించినట్లు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు వెల్లడించింది. ఉత్తమ ఆటగాళ్లతో జట్టును కూర్చడమే ప్రాధాన్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఇటీవల హసీనా ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్యార్థులు చేపట్టిన ఆందోళనలో ఆసిఫ్ కీలకంగా వ్యవహరించారు. దీంతో మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని ఏర్పాటైన అడ్వైజరీ కేబినెట్‌లో ఆయన క్రీడల శాఖ బాధ్యతలను పర్యవేక్షిస్తున్నారు.

బంగ్లాదేశ్ లో ఈ ఏడాది జనవరిలో జరిగిన ఎన్నికల్లో ఈ మాజీ కెప్టెన్.. అవామీ లీగ్ పార్టీ నుంచి ఎంపీగా ఎన్నికయ్యాడు. అల్లర్ల నేపథ్యంలో పార్లమెంట్ రద్దవడంతో పదవీచ్యుతుడయ్యాడు. ఇక, జట్టులో ఎంట్రీ లభించడంతో షకీబ్ ప్రస్తుతం లాహోర్‌లోని గడాఫీ క్రికెట్ స్టేడియంలో జరిగే ట్రైనింగ్‌లో పాల్గొన్నాడు. బంగ్లాదేశ్‌లో అల్లర్లు, హసీనా రాజీనామా నాటి నుంచి మీడియాకు దూరంగా ఉంటున్న షకీబ్ .. కెనడా నుంచి నేరుగా పాకిస్థాన్ వెళ్లిపోయి జట్టుతో చేరాడు.



సాధారణంగా సోషల్ మీడియాలో చురుగ్గా ఉండే ఈ క్రికెటర్.. అల్లర్ల పరిస్థితిపై స్పందించకపోవడం విమర్శలకు దారితీసింది. "అల్లర్ల కారణంగా చోటుచేసుకున్న మరణాలకు.. ఓ చట్టసభ్యుడిగా అతడు బాధ్యత వహించాల్సిందే. అతడు ఎందుకు మౌనంగా ఉంటున్నాడో స్వదేశానికి వచ్చి వివరణ ఇవ్వాలి" అని డిమాండ్లు వినిపిస్తున్నాయి.

ఇదిలాఉండగా.. ఆగస్టు 21 నుంచి పాకిస్థాన్, బంగ్లాదేశ్ మధ్య టెస్టు సిరీస్ ప్రారంభం కానుంది. ఈనెల 30న కరాచీలో ఆరంభమయ్యే రెండో టెస్టును ఖాళీ స్టేడియంలో నిర్వహించాలని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు నిర్ణయించింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 19న మొదలయ్యే ఛాంపియన్స్ ట్రోఫీ కోసం కరాచీ స్టేడియంలో పీసీబీ మరమ్మతులు చేయిస్తోంది. ఆ పనులు ఇంకా కొనసాగుతుండటంతో అభిమానులను అనుమతించకూడదని నిర్ణయించారు.

# కోహ్లీ టీంలోకి రోహిత్..RCB లోకి హిట్ మ్యాన్ ఎంట్రీ

ఐపీఎల్ 2025 సీజన్‌కు ఇంకా చాలా సమయం ఉన్నా.. ఇప్పటి నుంచే దాని గురించి పెద్దన చర్చ నడుస్తోంది. ఈ మెగా వేలానికి ముందు ఆటగాళ్ల రిటెన్షన్, రిలీజ్‌ల విధివిధానాలపై ఐపీఎల్ యాజమాన్యం టీం ఓనర్లతో మీటింగ్ నిర్వహించింది.

ఆటగాళ్ల రిటెన్షన్, రిలీజ్ విధివిధానాల గురించి ఈ మీటింగ్‌లో ఖరారు చేయడం జరిగింది. కొత్తగా తీసుకువచ్చిన రూల్స్ ప్రకారం చాలామంది ఆటగాళ్లు తమ టీంను వదిలిపెట్టి, వేరే టీంల్లోకి వెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈక్రమంలోనే ముంబై ఇండియన్స్ మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ ఆ జట్టును వీడటం ఖాయం అంటూ వార్తలు వస్తున్నాయి. ఐపీఎల్‌లో అత్యధికంగా టైటిల్ గెలిచిన ముంబై ఇండియన్స్ జట్టు రోహిత్ శర్మను కాదని.. హార్దిక్ పాండ్యాకు జట్టు పగ్గాలు అప్పగించింది. అయితే రోహిత్ శర్మను కెప్టెన్ నుంచి తొలగించడాన్ని అభిమానులు ఇప్పటికి జీర్ణించుకోలేకపోతున్నారు. జట్టుకు ఐదుసార్లు టైటిల్ అందించిన కెప్టెన్‌ను తొలగించి హార్దిక్ పాండ్యాకు ఎలా బాధ్యతలు అప్పగిస్తారంటూ ముంబై ఇండియన్స్ యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ముంబై ఇండియన్స్ యాజమాన్యం తీసుకున్న ఈ నిర్ణయంపై సర్వత్ర విమర్శలు కూడా వచ్చాయి. ఇదే సమయంలో కెప్టెన్‌గా పగ్గాలు చేపట్టిన హార్దిక్ పాండ్యా గత సీజన్‌లో ఘెరంగా ఫెయిల్ అయ్యాడు. దీంతో జట్టు పగ్గాలు తిరిగి రోహిత్‌కు అప్పగించాలని అతని అభిమానులు డిమాండ్ చేస్తున్నారు. అయితే రోహిత్‌ను తిరిగి కెప్టెన్ చేయడానికి జట్టు యాజమాన్యం పెద్ద ఆసక్తి చూపించడం లేదు. దీంతో రోహిత్ ముంబై జట్టును వీడాలని డిసైడ్ అయినట్టు వార్తలొస్తున్నాయి.

కొత్తగా వచ్చిన రూల్స్‌ను బట్టి చూస్తే ఆటగాళ్ల రిటెన్షన్, రిలీజ్‌లో భాగంగా రోహిత్ శర్మ ముంబై ఇండియన్స్‌ను వీడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఒకవేళ రోహిత్ ముంబై ఇండియన్స్‌కు గుడ్ బై చెబితే..అతని కోసం RCB, గుజరాత్ టైటాన్స్ టీంలు పోటీ పడటం



ఖాయంగా కనిపిస్తోంది. ముఖ్యంగా RCB యాజమాన్యం రోహిత్ కోసం ఎంత ఖర్చు చేయడానికి అయినా రెడీ ఉన్నట్టు కనిపిస్తోంది. ముంబై ఇండియన్స్ జట్టు నుండి రోహిత్ శర్మను RCB జట్టులోకి తీసుకుని అతనికి కెప్టెన్సీ ఇవ్వాలనేది RCB మేనేజ్‌మెంట్ ఉద్దేశం. రోహిత్, విరాట్ ఇద్దరూ అంతర్జాతీయ టీ20 క్రికెట్‌కు వీడ్కోలు పలికారు.

అయితే స్టార్ ఆటగాళ్లిద్దరూ ఐపీఎల్‌లో ఆడనున్నారు. తద్వారా రోహిత్ శర్మ అనుభవాన్ని ఉపయోగించి చాంపియన్‌గా నిలవాలనేది RCB జట్టు కల. తాజాగా దీనిపై టీమిండియా మాజీ క్రికెటర్ దినేష్ కార్తీక్ స్పందించాడు. ఓ నెటిజన్.. రోహిత్ శర్మ ఆర్సీబీ కెప్టెన్‌గా వస్తే దానిపై మీ అభిప్రాయం ఏంటి? అని అడిగిన ప్రశ్నకు దినేష్ కార్తీక్ మౌనం వహించాడు. ఏం చెప్పాలో అతనికి అర్థం కాలేదు. డీకే ఇచ్చిన రియాక్షన్‌ను బట్టి.. రోహిత్ శర్మ ఆర్సీబీలోకి వస్తున్నాడంటూ ఫ్యాన్స్ ఫిక్స్ అయిపోతున్నారు. రోహిత్ ఆర్సీబీకి కెప్టెన్‌గా ఆడితే.. RCB కి తొలి ఐపీఎల్ ట్రోఫీ రావడం ఖాయం అంటున్నారు అతని ఫ్యాన్స్ రోహిత్, విరాట్ ఇద్దరు ఒకే టీంకు ఆడుతుంటే అభిమానుల ఆనందానికి అడ్డు ఉండదు. మరి రోహిత్ శర్మ RCB జట్టులోకి ఎంట్రీ ఇస్తే సీన్ ఎలా ఉంటుందో చూడాలి.

# ప్రేక్షకులు లేకుండానే పాకిస్థాన్ వర్సెస్ బంగ్లాదేశ్..

కరాచీ వేదికగా ఈ నెల 30 నుంచి పాకిస్థాన్ వర్సెస్ బంగ్లాదేశ్ మధ్య రెండవ టెస్ట్ మ్యాచ్ షురూ కానుంది. అయితే ప్రేక్షకులు లేకుండానే ఈ మ్యాచ్ జరగనుంది.

స్టేడియంలో జరుగుతున్న పునరుద్ధరణ పనుల కారణంగా ఈ టెస్ట్ మ్యాచ్‌కు ప్రేక్షకులను అనుమతించొద్దని నిర్ణయించామని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ప్రకటించింది. వచ్చే ఏడాది పాకిస్థాన్ వేదికగా జరగనున్న ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ కోసం పీసీబీ స్టేడియాలను సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగా పాక్-బంగ్లా జట్ల మధ్య జరగనున్న రెండవ టెస్ట్ మ్యాచ్‌కు ఆతిథ్యం ఇవ్వనున్న మైదానంలో కూడా నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. అందుకే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. కరాచీ టెస్ట్ మ్యాచ్‌కు స్టేడియంలోకి అభిమానులను అనుమతించ బోమని పీసీబీ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది. "ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కోసం జరుగుతున్న సన్నాహాల్లో భాగంగా స్టేడియంలో కొనసాగుతున్న నిర్మాణ పనుల దృష్ట్యా పాకిస్థాన్-బంగ్లాదేశ్ మధ్య ఆగస్టు 30 నుంచి జరగాల్సిన రెండవ టెస్ట్ మ్యాచ్‌కు ప్రేక్షకులను అనుమతించొద్దని పీసీబీ నిర్ణయించింది. సెప్టెంబర్ 3 వరకు ప్రేక్షకులకు అనుమతి లేదు. మన క్రీడాకారులకు ప్రోత్సాహం, ఉత్సాహం అందించేందుకు ఔత్సాహిక మద్దతుదారులది కీలక పాత్ర అని మేము అర్థం చేసుకున్నాం. కానీ అన్ని ఆప్షన్లను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత ప్రేక్షకులు లేకుండానే మ్యాచ్‌ను నిర్వహించడం సురక్షితమని నిర్ధారించాం" అని ప్రకటనలో బీసీసీఐ పేర్కొంది. కాగా పాకిస్థాన్-బంగ్లాదేశ్ జట్ల మధ్య రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ జరగనుంది.



రెండో టెస్టు ఆగస్టు 30 నుంచి సెప్టెంబర్ 3 వరకు, తొలి టెస్ట్ ఆగస్టు 21న రావల్పిండి వేదికగా ప్రారంభం కానుంది. పీసీబీ ప్రకటనతో రెండవ మ్యాచ్ టికెట్ విక్రయాలను వెంటనే ఆపివేశారు. ఇక ఇప్పటికే టిక్కెట్ కొనుగోలు చేసిన అభిమానులకు డబ్బును తిరిగి చెల్లిస్తామని పీసీబీ హామీ ఇచ్చింది. ఇదిలావుండగా టెస్టు సిరీస్ కోసం బంగ్లాదేశ్ జట్టు మంగళవారమే పాకిస్థాన్ చేరుకుంది.

బంగ్లాదేశ్ టెస్ట్ జట్టు ఇదే..

హెస్సేన్ శాంటో (కెప్టెన్), మహ్మదుల్ హసన్ జాయ్, జకీర్ హసన్, షాద్మాన్ఇస్లాం,మోమినుల్ హక్, ముష్ఫికర్ రహీమ్, షకీబ్ అల్ హసన్, లిట్టన్ దాస్, మెహిదీ హసన్ మిరాజ్, తైజుల్ ఇస్లాం, నయీమ్ హసన్, నహీద్ రానా,షోరీ ఇస్లాం హసన్ మహమూద్, తస్కిన్ అహ్మద్, ఖలీద్ అహ్మద్.

# న్యూజిలాండ్ స్టార్ క్రికెటర్ల సంచలన నిర్ణయం!

న్యూజిలాండ్ స్టార్ క్రికెటర్లు డెవాన్ కాన్వే, ఫిన్ అలెన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. కివీస్ క్రికెట్ బోర్డు సెంట్రల్ కాంట్రాక్ట్‌లను వీరిద్దరూ వదులుకున్నారు.

ఫ్రాంచైజీ క్రికెట్ ఒప్పందాల దృష్ట్యా కాన్వే, అలెన్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. వీరిద్దరూ తమ కాంట్రక్ట్ రెన్యూవల్‌పై సంతకం చేయలేదని కివీస్ క్రికెట్ వర్గాలు వెల్లడించాయి.

అయితే వీరిద్దరూ సెంట్రల్ కాంట్రాక్ట్ వదులుకున్నప్పటికి బ్లాక్‌క్యాప్స్ సెలెక్షన్‌కు మాత్రం అందుబాటులో ఉంటారని బోర్డు స్పష్టం చేసింది. ఈ డిసెంబర్‌లో అలెన్ బిగ్ బాష్ లీగ్‌లో ఆడనుండగా.. కాన్వే వచ్చే ఏడాది జనవరిలో సౌతాఫ్రికా టీ20 లీగ్‌లో ఆడనున్నాడు. కాగా ఇప్పటికే కేన్ విలియమ్సన్, లూకీ ఫెర్గూసన్, ట్రెంట్ బౌల్ట్, మిల్నే వంటి స్టార్ క్రికెటర్లు సైతం బోర్డు కాంట్రాక్ట్‌లను వదులు కున్నారు. కివీస్ సెంట్రల్ ప్లేయింగ్ కాంట్రాక్ట్ నుండి నేను వైదొలగాలని నిర్ణయించుకున్నాను. నా అభ్యర్థను అంగీకరించినందుకు న్యూజిలాండ్ క్రికెట్‌కు ధన్యవాదాలు. ఈ నిర్ణయం నేను అన్ని ఆలోచించే తీసుకున్నాను. నా కుటంబంతో కొద్ది రోజులు గడపాలనకుంటున్నాను. అదేవిధంగా బ్లాక్‌క్లాప్స్ తరపున ఆడేందుకు నేను ఎప్పుడూ సిద్ధంగా



ఉంటాను.

ఐసీసీ వరల్డ్ ఛాంపియన్‌షిప్ సైకిల్‌లో ముఖ్యమైన టెస్టు సిరీస్‌లలో భాగమైనందుకు చాలా సంతోషంగా ఉంది. అంతేకాకుండా వచ్చే ఏడాది ఫిబ్రవరిలో పాకిస్తాన్‌లో జరిగే ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడేందుకు కూడా ఆతృతగా ఎదురుచూస్తున్నాని న్యూజిలాండ్ క్రికెట్ విడుదల చేసే ప్రకటనలో డెవాన్ పేర్కొన్నాడు. కాగా అఫ్గానిస్తాన్, శ్రీలంకతో టెస్టు సిరీస్‌లకు కాన్వేకు న్యూజిలాండ్ జట్టులో చోటు దక్కింది.

# దేశ ప్రగతిలో ప్రతి భారతీయుడూ కీలక ప్లేయరే: సచిన్ తెందూల్కర్

దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా జరిగింది. జాతీయజెండా ఆవిష్కరణలు చేసి సంబరాలు జరుపుకుంటున్నారు. ఈసందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు చెబుతూ సోషల్ మీడియా వేదికగా క్రీడా ప్రముఖులు పోస్టులు పెట్టారు.

దేశ ప్రగతిలో ప్రతి భారతీయుడు కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.

"దేశం కోసం కేవలం క్రీడాకారులు మాత్రమే ఆడటం లేదు. ప్రతి భారతీయుడు తమ కర్తవ్యాలను నిర్వర్తిస్తూ దేశ వృద్ధిలో భాగమవుతున్నాడు. అలాంటివారే కీలక ప్లేయర్లు. జాతీయ గీతాలాపన చేస్తున్నప్పుడు అది మన కోసమేనని తెలుసుకోండి. భారత్ కోసం ఆడేందుకు వెళ్లిన ప్రతిసారీ నాకు అదే భావన కలిగేది"- సచిన్

"మనకు స్వేచ్ఛ ఎంతో విలువైంది. మన నిజమైన హీరోలు ప్రతి రోజూ తమ రక్తం చిందించడం వల్ల సాకారమైంది. ఎప్పటికీ స్వాతంత్ర్య దినోత్సవాన్ని మరిచిపోవద్దు"- గౌతమ్ గంభీర్

"భారతీయులందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. త్రివర్ణ పతాకం రెపరెపలాడుతూనే ఉండాలి"- ఇర్ఫాన్ పఠాన్

"భారత స్వాతంత్ర్యం కోసం ఎన్నో త్యాగాలు చేసిన పోరాట యోధులను గుర్తుకుతెచ్చుకోవాల్సిన ఆవశ్యకత ఉంది. ఒక దేశంగా మన విలువలను ప్రపంచానికి చాటి చెప్పాలి. న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం అందరికీ వర్తింపజేస్తాం"- జైషా, బీసీసీఐ కార్యదర్శి

# చరిత్ర సృష్టించిన దక్షిణాఫ్రికా క్రికెటర్

హైదరాబాద్: టెస్టు క్రికెట్‌లో దక్షిణాఫ్రికా ప్లేయర్ కేశవ్ మహరాజ్ చరిత్ర సృష్టించారు. ఒకే టెస్టులో వరుసగా అత్యధిక ఓవర్లు బౌలింగ్ వేసిన తొలి ఆటగాడిగా ఆయన నిలిచారు. వెస్టిండీస్‌తో జరిగిన తొలి టెస్టులో ఆయన వరుసగా 66.2 బౌలింగ్ చేశారు. తొలి ఇన్నింగ్స్‌లో 40, రెండో ఇన్నింగ్స్‌లో 26.2 ఓవర్లు వేశారు. గతంలో ఈ రికార్డు భారత ఆటగాడు నరేంద్ర హిర్వానీ పేరిట ఉండేది. 1990లో ఇంగ్లండ్‌పై ఆయన వరుసగా 59 ఓవర్లు బౌలింగ్ చేశారు.



Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**